# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 27, సెప్టెంబర్ 2024 — 16 పేజీలు




## గ్రామాల సమగ్ర నివేదికలను అందజేయాలి





16లో.. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

# దసరా కనుకగా ఇందిరమ్మ ఇండ్లు

2 లో..

- తెలంగాణ సర్కార్ కసరత్తు
- ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్దిదారుల ఎంపిక
- కొత్తరేషన్ కార్డుల మంజూరి... సన్న బియ్యం పంపిణీ
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి







**హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:** తెలంగాణ ర్త్రాషంలో గత 10 సంవత్సరాలుగా గూడు లేని నిరుపేదలు ఎప్పుడేప్పుడా అని ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కల నేరవేరనుంది.తెలంగాణ రాష్ట్రంలో గత డిసెంబర్‌లో ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టో ద్వారా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఒక్కో లబ్దిదారునికి 5లక్షల రూపాయలు కేటాయిస్తామని నివాస స్థలం లేని నిరుపేదలకు సైతం ఈ ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ విధితమే.దసరా కనుకగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తుంది.లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమీటీలను నియామించాలని పారదర్శంగా లబ్దిదారులను ఎంపిక చేసే ప్రక్రియను ఇందిరమ్మ కమిటీలకు అప్పజేప్పలని త్వరలోనే కమిటీల ఎంపిక మార్గదర్శకాలను జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# కదిలిన రామదండు

- నేడు రెడ్లవాడకు బీజేపీ బృందం
- రాముని గుట్టను పరిశీలించనున్న నాయకులు
- క్వారీ అనుమతులు రద్దుకై కదిలిన రామభక్తులు



2 లో..

**నెక్కొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** రెడ్లవాడ క్వారీలో బ్లాస్టింగుల సాక్షిగా ధ్వంసమైపోతున్న రాముని గుట్టను శుక్రవారం జిల్లా స్థాయి బిజెపి నాయకుల బృందం పరిశీలించనుంది. 'రామునిపై రాళ్ళ వర్షం' శీర్షికను రామునికి జరుగుతున్న అపచారంపై వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనంపై బిజెపి జిల్లా నాయకత్వం స్పందించింది.

## ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసింది బీఆర్ఎస్ పార్టీనే..

- ఉప ఎన్నిక జరిగితే బీఆర్ఎస్‌పార్టీకి డిపాజిట్ కూడా రాదు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ఘాటుగా స్పందించారు.

2లో..

## ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసింది బీఆర్ఎస్ పార్టీనే..

మొదటి పేజీ తరువాయి

ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను కాలరాసింది బీఆర్ఎస్ పార్టీయేనని ఆరోపించారు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నికలే జరిగితే బీఆర్ఎస్‌పార్టీకి డిపాజిట్లు కూడా రావని కడియం శ్రీహరి తేల్చి చెప్పారు. మొదటి నుంచి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కూడా గులాబీ పార్టీ అని కామెంట్ చేశారు. అవినీతి, అక్రమాలకు మారుపేరు బీఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. శాసనసభా పక్షాలను సైతం విలీనం చేసుకున్న చరిత్ర ఆ పార్టీదేనని కడియం శ్రీహరి విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా చరిత్రను కనుమరుగు చేసేందుకే ముక్కలు చేసిన ఘన చరిత్ర కేసీఆర్ ది అని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసారని, ఓ కుటుంబం చేతిలో తెలంగాణరాష్ట్రం బందీ అయ్యిందని వాపోయారు. ఉప ఎన్నిక అనివార్యమైతే తాము సిద్ధంగా ఉన్నామని కడియం శ్రీహరి తెలిపారు.

# చివరి మజిలీ చేరేదెలా...!



వరద దాటికి ధ్వంసమైన స్మశాన వాటిక ప్రాంతాలు



ఖమ్మం,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: ఖమ్మం నగరంలో కాల్వఒడ్డు హిందూ స్మశాన వాటిక ఇటీవల కురిసిన ఆకాల తుఫాన్‌కు మున్నేరు వరద ఉద్ధృతి పెరిగి, స్మశాన వాటిక పూర్తిగా మునిగిపోయింది. దీంతో స్మశాన వాటికలోని స్నానఘట్టాల వద్ద ఉన్న కుళాయిలు ధ్వంసం అయ్యాయి. నీటి కొరత తీవ్రతరమైంది. అంత్యక్రియలు జరిపే చోటు నేలమట్టమైంది. పిండాలు పెట్టి, కర్మలు చేసే మెట్ల వద్ద ఇనుపపందిరి కూలిపోయింది. స్మశాన వాటికకు ఉన్న ఇరువైపులా ప్రహరీలు కూలిపోయాయి. దీంతో చివరి మజిలీ సాగేదెలానని ఖమ్మం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హిందూ స్మశాన వాటికకు వచ్చే మృతుల బంధువులు అంత్యక్రియలు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. స్మశాన వాటిక పూర్తిగా బురద నిలిచిపోవడంతో కాలు జారి పడుతున్నారు. స్మశాన వాటికకు మృతదేహాలను తీసుకొచ్చే బంధువులు స్నానం చేసేందుకు ట్యాంక్‌లలో నీళ్లు లేకపోవడతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ఉధృతి తగ్గి కొన్ని రోజులు గడుస్తున్నప్పటికి స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర ఆలస్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి స్మశాన వాటికలో మరమ్మత్తులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అంత్యక్రియలకు వచ్చే బందువుల వద్ద మంగలి నాగయ్య గుండుకు రూ.1116లు డిమాండ్ చేసి తీసుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మంగలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రేపు మెగా జాబ్‌మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారి ఎస్.మాధవి

ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: వివిధ కంపెనీలలో ఖాళీగా ఉన్న 850 ఉద్యోగాల భర్తీకి గాను రేపు (సెప్టెంబర్ 28న) శనివారం ఉదయం 10గంటల నుండి స్థానిక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని, ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికెట్స్ జిరాక్స్,కాపీలతో వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాల కోసం 9063858341 నందు సంప్రదించాలనిమాధవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జూనియర్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌కు హార్వెస్ట్ విద్యార్థుల ఎంపిక



ఖమ్మం,విద్యావిభాగం,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: ఇనిస్టిట్యూట్ ఆఫ్ మ్యాథమ్యాటిక్స్ ఎడ్యుకేషన్ ధానె వారి ఆధ్వర్యంలో జూనియర్ మ్యాథమ్యాటిక్స్ ఒలింపియాడ్ పరీక్ష వ్రాయుటకు అవసరమయ్యే అర్హత పరీక్ష మ్యాథ్స్ అప్టిట్యూడ్ టెస్ట్ 2024కు తమ విద్యార్థినీ, విద్యార్థులు 30మంది ఎంపికైనట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్ట్ 31న దేశ వ్యాప్తంగా నిర్వహించిన మొదటి లెవల్ మ్యాథ్స్ అప్టిట్యూడ్ టెస్ట్‌లో తమ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫిబ్రవరి 2025లో నిర్వహించబోయే రెండవ లెవల్ జూనియర్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షకు 30 మంది ఎంపిక కావడమే కాక, తమ విద్యార్థి జి.అర్జున్ 84 మార్కులతో మొదటి స్థానం సాధించగా ఎస్.అభిరామ్ 76 మార్కులతో రెండవ స్థానం, ఈషాసింగ్, కృష్ణ, సుచేత్, ఆయోగ్ ధీర్ 74మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. గణిత శాస్త్రంలో క్లిష్ట పద్ధతిలో నిర్వహించే ఈ పరీక్షల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. గురువార హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్థులను అభినందించి తదుపరి పరీక్షలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి బ్రాంచ్ ఇంచార్జ్‌లు జి.ఉమా మహేశ్వరరావు, కె.నాగరాజు,గణిత శాస్త్ర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు హక్కుల సాధనకు పోరాడాలి

బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి

ఖమ్మం కల్చరల్,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: వీర వనిత, తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి అన్నారు. గురువారం వీరనారిమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో ఆ సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన జరిగిన చిట్యాల ఐలమ్మ జయంతి సభలో జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు పోరాటాల ద్వారానే తమ సాధికారతను సాధించగలరని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పరంగా మహిళలకు లభించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు తోటి మహిళలను చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరనారిమణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు పుల్లూరి నాగయ్య, గుంతేటి వీరభద్రం, జంగిపల్లి రవి, సమితి, ఎస్సీ,ఎస్టీ,బీసి మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జాన్ బి.కల్పన, జ్యోతి, వందు,లక్ష్మీభవాని, భావన, శ్రీదేవి,దీనకుమారి, లలిత, స్వాతి, మం జుల,పద్మ,బి.రూసీ్స, వీరన్న ,శ్రీనివాస్ నాయక్, రవీందర్‌నాయక్, గాయకులు ఫక్రుద్దీన్, రమ, నారాయణ పాల్గొన్నారు.

# దసరా కనుకగా ఇందిరమ్మ ఇండ్లు

మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ఇండ్లతో పాటు రాష్ట్రంలో పెండింగ్‌లోఉన్న కొత్తరేషన్ కార్డులను సైతం మంజూరు చేస్తామని ప్రతి రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.అభయహస్తం పేరిట 6గ్యారంటీలను అమలు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఇటీవలనే సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.6 గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా పథకం కింద అన్నదాతలకు పంట పెట్టుబడి సహాయంగా ఎకరాకి 15వేల రూపాయల చొప్పున ఇచ్చేందుకు సర్కార్ సిద్ధమవుతుంది.

పంట పండించే భూములకే ఈ పథకం వర్తింపజేయాలని 10 ఎకరాల లోపు ఉన్న రైతాంగానికి పంట సహాయం అందించాలని ఇటీవలనే మంత్రుల సబ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు వార్తలు వెలువడుతున్నాయి.రాష్ట్రంలో రైతు రుణమాఫీ పథకంలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన తెలంగాణ సర్కార్ రైతులకు పూర్తి రుణమాఫీ జరగాలని అందుకు నాలుగో విడతలో రుణమాఫీ కానీ రైతులకు మాఫీ చేయనున్నట్లు మంత్రులు పదేపదే చెబుతున్నప్పటికీ అన్నదాతల్లో మాత్రం అయోమయం నెలకొంది.ఏది ఏమైనా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది.

## కదిలిన రామదండు

మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారాన్ని ఇప్పటికే రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసిన నాయకులు శుక్రవారం స్వయంగా గుట్టను పరిశీలించాలని నిర్ణయించారు. అనంతరం గ్రామస్తులతో చర్చించి రాముని గుట్టను కాపాడుకోవడానికై తగు కార్యాచరణ ప్రకటించనున్నారు.

అదేలా ఉండగా క్వారీ వల్ల రాముని ఆనవాళ్ళతో పాటు రాముడు కొలువై ఉన్న గుట్ట కూడా పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉండటంలో క్వారీ అనుమతుల రద్దుకై సమీప గ్రామాల ప్రజలు ఒక్కతాటిపైకి వస్తుండటం విశేషం.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా సే సీఖెన్ -2024 ప్రారంభం

ఖమ్మం,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: ఖమ్మ జిల్లాలోని ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా సే సీఖెన్–2024 అనే అనుభవాత్మక కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ ఆర్ఎంఒ. కళావతిబాయి ఆధ్వర్యంలో మేరా యువ భారత్ తరపున జిల్లా అధికారి భాను హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 8 మంది అభ్యర్థులలో బ్రౌన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కాలేజీకి చెందిన 5 మంది విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని తెలిపారు.

ఈ అనుభవాత్మక అభ్యాస కార్యక్రమం ద్వారా యువతకు ఆసుపత్రి సేవలపై అవగాహన కల్పిస్తూ వారిలోని సేవా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వైద్య రంగంలో ప్రయోగిక అనుభవాన్ని పొందడమే కాకుండా సమాజ సేవలో తమ వంతు పాత్రను నిర్వహించే అవకాశం కూడా లభిస్తుందన్నారని స్పష్టం చేశారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలపై రోగులకు అవగాహనే కల్పించటంతో సహా పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు కూడా తెలియజేశారు.

# 29న బాలు యుగళ గీతాంజలి

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: తన పాటతో స్పష్టమైన వ్యాఖ్యానంతో చక్కనైన ఉచ్ఛారణతో తెలుగుబాషకు సొబగులద్దిన గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం వర్ధంతిని పురస్కరించుకొని ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈనెల 29 మొగిలి సమర్పణలో బాలు యుగళ గీతాంజలిని నిర్వహిస్తున్నామని సంస్థ అధినేత మొగిలి గుణకర్ తెలిపారు. గురువారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యకు నివాళిగా సమర్పించే యుగళ గీతాంజలిలో గాయకులు ఎస్పీరమణ, ఆకుల గణపతిరాజు, ఆరేపల్లి పున్నయ్య, వివిరెడ్డి గళాలతో జతకలిసి వంజా మాలతి, కీర్తన, స్వప్న, కీర్తి యుగళ గీతాలను ఆలపిస్తారని వివరించారు.

ఈగాన విభావరికి పుసులూరి శ్రీలత రామారావు కావేరి వ్యాఖ్యానం అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్‌గా భక్తి గీతాల గాయకుడు నటుడు నాగసాయి, కన్వీనర్‌గా కొడుమూరు రమేష్‌బాబు, కో-కన్వీనర్‌గా కొండపల్లి మురళీకృష్ణ వ్యవహరిస్తారని అన్నారు. పూర్తి వినోదభరితమైన ఈ సాంస్కృతిక వేడుకకు కళాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గుణకర్ కోరారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ సారయ్యకు డిటిఎఫ్ అభినందనలు

నర్సంపేట,సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త



నర్సంపేట ఎంఈవోగా పదవి బాధ్యతలు చేపట్టిన కొర్ర సారయ్యకు నర్సంపేట డిటిఎఫ్ మండల శాఖ గురువారం ఎంఆర్‌సిలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దార్ల రవీందర్, ఎస్‌కే సర్దార్‌లు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పదవి బాధ్యతలు చేపట్టిన ఎంఈవోకి సారయ్య పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్, పాలడుగుల రాజేందర్, దాసరి, రమేష్, బుజ్జి రాములు, గోపాల్ రావు, వీర రామస్వామి, జెట్టి రవి, నందగోపాల్, శోభన్ కుమార్, మర్ద వెంకటేశ్వర్లులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన మున్నూరు కాపు తిరుపతి సంఘ బాధ్యులు

నర్సంపేట, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త



నర్సంపేట మండలంలో రాజుపల్లె గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ బుధవారం దశదిన కర్మ వేడుకలకు హాజరైన మున్నూరు కాపు పటేల్ పరపతి సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్, ఆకుల శ్రీనివాస్, జెడ్పివైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పరాచకపు సదానందం, ఆలువాల భిక్షపతి, ఉపాధ్యక్షుడు కడారి కుమార్ స్వామి, నాడెం సాంబయ్య, పంబి చంద్రమొగిలి, మాదాసి వెంకటేశ్వర్లు, నూకల కృష్ణమూర్తి, శీలం రమేష్, నూకల వీరభద్ర రావు, సత్తు అశోక్, మహాలక్ష్మి వెంకటరామ నర్సయ్య, పసునూటి వెంకటరామ నరసయ్య, పుట్టా హనుమయ్య, వేల్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ పిఆర్టియు మండల నూతనకమిటీ ఎంపిక

గార్ల, సెప్టెంబర్26 (ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రొగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (పిఆర్టియు) మండల నూతన కమిటిని ఎంపిక చేయడం జరిగిందని సంఘం తెలిపింది. సంఘం జిల్లా స్థాయి సమావేశం గురువారం డోర్నకల్‌లో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షులుగా చింతనిప్పు రమేష్, ప్రధానకార్యదర్శిగా మహ్మద్ మహమూద్ అలీ, అసోసియేట్ అధ్యక్షులుగా భూక్య రమేష్, మహిళా ఉపాధ్యక్షులుగా మంజుల, కార్యదర్శిగా ప్రశాంతికుమారి, జిల్లా కార్యదర్శులుగా నాగేశ్వరరావు, సురేందర్‌రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులుగా సంపత్ కుమార్ చార్యులు, ఉపాధ్యక్షులుగా స్లీవ్‌రాజ్, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, వేణు, జయరాజ్,లను ఏకగ్రీవంగా ఎన్నినేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు చింతనిప్పు రమేష్ మాట్లాడుతు పనిసర్దుబాటులో భాగంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన 25జీఓ పిఎస్, యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి అసంబద్ధంగా ఉన్నదని, జీఓను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో సంబంధం లేకుండా 30మంది విద్యార్థులు దాటిన ఒక పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేటి నుండి జోనల్ స్థాయి క్రీడా పోటీలు

చెన్నారావుపేట,సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త

మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేటినుండి రెండు రోజుల పాటు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ స్థాయిక్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో సరళ,స్కూల్ గేమ్ కార్యదర్శి, వ్యాయమ ఉపాధ్యాయుడు భిక్షపతి తెలిపారు. ఈ నెల 27న అండర్ 14 సంవత్సరాలు 28న 15 సంవత్సరాలు బాలబాలికలకు పోటీలు ఉంటాయన్నారు. నెక్కొండ,చెన్నారావుపేట మండలాల అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు అని అన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాల్లో పోటీలు ఉంటాయని పోటీలకు వచ్చే విద్యార్థులు స్టడీ సర్టిఫికేట్‌తో హాజరుకావాలన్నారు.

## పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకనిక ఐలమ్మ

గార్ల, సెప్టెంబర్26 (ప్రభాతవార్త:



భూమికోసం, భుక్తికోసం, వెట్టివాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకనిక చిట్యాల ఐలమ్మ అని మానవహక్కుల పరిరక్షణ సంస్థ మహబూబాబాద్ జిల్లా సెక్రటరి ఏసుమల్ల రాజశేఖర్ అన్నారు. తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక అమరవీరుల స్థూపంవద్ద జయంతి సందర్భంగా ఆమే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. తన 5ఎకరాల భూమిని కైవసం చేసుకోవడానికి పన్నాగం పన్నిన దొరపాలనకు తిరగబడి ఎదురునిలిచి చిట్యాల ఐలమ్మ తొలి భూపోరాటానికి నాంది పలికిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆంధ్రమహాసభ పిలుపు మేరకు జమీందార్లకు, జాగీర్దార్ భూస్వాములకు వ్యతిరేకంగాను, తెలంగాణ విముక్తికోసం వీరోచితంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని పేర్కొన్నారు. అలనాటి ఐలమ్మ పోరాటాలను స్ఫూర్తిగా ఆనాటి మహిళలు పునికిపుచ్చుకొని సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులకు ఎదురునిలిచి అరికట్టెందుకు సంసిద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండా రాముగౌడ్, యాకూబ్‌పాష, ఉద్యమనాయకులు కొమ్రరాజు జగదీష్, దీకొండరాము, వెంకటేష్, విఠల్, పిల్లలమర్రి వీరస్వామి, తదితరులున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

గార్ల, సెప్టెంబర్26 (ప్రభాతవార్త:



వెట్టివాకిరి విముక్తి కోసం జమీందార్ల, జాగీర్దాలకు వ్యతిరేకంగా ఎదురు నిలిచి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇంటూరి వెంకట రాజకుమారి అన్నారు. తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎకనామిక్స్ అధ్యాపకులు అడపాల ప్రసాదరావు ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు బాంచన్‌దొర నీకాళ్ళు మొక్కుతా దొర వెట్టిచాకిరి భూస్వాములు, దొరలపాలన నుండి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత ఐలమ్మ అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడేందుకు తన ఇంటినే పోరాటకేంద్రంగా మార్చి తనభర్త కుమారుల సహకారంతో దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ఎదురు నిలిచి పోరాడి మహిళలకు స్ఫూర్తిని అందించారని అన్నారు. ఆమే ఆశయాల సాధనకోసం సమాజంలో జరుగుతున్న దోపిడి, మహిళలపై దాడులను ఎదురించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు చాంప్ల, లక్ష్మాలాల్, జోగ్యానాయక్, వేముల రవీందర్, గొడుగు సోమన్న, సత్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, రాంబాబు, సుజాత, ప్రవంతి, సంధ్య, నాన్ టీచింగ్ సిబ్బంది విమల, అంబేద్కర్, రాజశేఖర్, ముత్తయ్య, సత్యనారాయణ, విద్యార్థులు, తదితరులున్నారు.

## మండల విద్యాశాఖ అధికారికి సన్మానం

దుగ్గొండి,సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త



నూతన మండల విద్యాశాఖాధికారి బాధ్యతలు చేపట్టిన ఎస్.వెంకటేశ్వర్లును గురువారం పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు అజీద్, ప్రధాన కార్యదర్శి పోలోజు భిక్షపతి, మండల అసోసియేట్ అధ్యక్షులు వీరన్న, రాష్ట్రబాధ్యులు మహేంద్రనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అహ్మద్, ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి,సతీష్, శ్రీనివాస్, నగేష్, సుధాకర్, తాజుద్దీన్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో మూగజీవాలు మృతి

మరిపెడ,సెప్టెంబర్26,(ప్రభాతవార్త:



మండలంలోని గాలివారిగూడెం గ్రామంలో గురువారం 11కెవి విద్యుత్ వైరు తెగి పడడంతో గ్రామానికి చెందిన నగినబోయిన వెంకటేష్ గొర్రెలను మేతకు తీసుకెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగెలు తగిలి గాయాల పాలైయ్యాడు. అలాగే తీగెలు తగిలి పది గొర్రెలు మృతిచెందాయి. విద్యుత్ ఘాతానికి గురైన వెంకటేష్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యుత్ ఘాతానికి గురైన 10 గొర్రెల విలువ సుమారు 1లక్ష 50వేలు ఉంటుందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నారు.

## మహిళా హక్కుల కోసం ఉద్యమించాలి

మరిపెడ,సెప్టెంబర్26,(ప్రభాతవార్త:



మహిళా హక్కుల సాధనకై ప్రతి ఒక్క మహిళ ఉద్యమంలోకి రావాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత అన్నారు. గురువారం మండలకేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో జిన్నా మాధవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐద్వా రెండవ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం తెచ్చిన కొన్ని చట్టాలు గ్రామీణస్థాయిలో అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని ఆమె కోరారు. పేరుకు మహిళలు ప్రజాప్రతినిధులుగా అధికారులుగా ఉన్నప్పటికీ భర్తలు పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మహిళ సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిపాటి ఉప్పలమ్మ, ఎల్లమ్మ, శోభ, శ్రీదేవి, మమత, మహబూబా, శైలజ, పద్మ, ఇద్దమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

కురవి,సెప్టెంబర్26,(ప్రభాతవార్త:

మండలంలోని బలపాల గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరి జరిగింది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం బలపాల గ్రామానికి చెందిన పిట్టల మోహన్‌రావు బుధవారం రాత్రి పని నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో కొంతమంది గుర్తుతెలియని దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న నగదు, బంగారం, వెండితో పాటు విలువైన వస్తువులను దొంగలు అపహరించుకపోయారన్నారు. బాధితుడు తెలిపిన ప్రకారం 6తులాల బంగారం, 26తులాల వెండి, రూ.25వేల నగదు దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# రక్తహీనత నుండి బయట పడాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**-మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-కాటారం కస్తూరిభాలో ఘనంగా పోషణ మాసం వేడుకలు**

కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



రక్తహీనత నుండి పిల్లలు, విద్యార్థులు బయటపడాలంటే ఆకుకూరలు, కూరగాయాలు, చిరుధాన్యాలు రోజు వారి భోజన్లంట ఉండేలా చూసుకోవాలని మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించగా సిడిపిఓ రాధిక రెడ్డి హజరై మాట్లాడారు. విద్యార్థులందరూ మంచి పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్తహీనత నుండి బయటపడాలంటే ఆనఉకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యమే మహభాగ్యంగా చదువుతో పాటు ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. డిహెచ్ఈడబ్ల్యు డిసి అనూష, మమతలు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ఎవరి సెల్ఫ్ సెక్యూరిటీ వారు చూసుకోవాలన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే పెద్దవారితో లేదా ఉపాధ్యాయులతో చెప్పాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. 1098పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిసిపిఓ వెంకటస్వామి, చైల్డ్ కో-ఆర్డినేటర్ తిరుపతి, కస్తూరిభా పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత రెడ్డి, సైపర్‌వైజర్స్ శివరాణి, వీణ, పోషణ్ అభియాన్ బిసి స్వప్న,, డిసి అనూష, మమత, అంగన్‌వాడీ టీచర్స్ ప్రేమలత, శ్యామల, క్రిష్ణవేణి, అనసూర్య, అమ్మక్క, అమృతరాణి, శ్యామల, విమల, కస్తూరిభా విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం**

## గోదావరి ఘాట్ వద్ద చెత్త కుండీల ఏర్పాటు

కాళేశ్వరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంఘమ ప్రధాన ఘాట్ వద్ద ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ఆదేశాల మేరకు గురువారం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెత్తకుండీలను ఏర్పాటు చేశారు. శ్రద్ధాకర్మ కార్యక్రమాలు దైవదర్శనం కొరకు వచ్చే భక్తులు గోదావరి ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించి ప్లాస్టిక్, దుస్తులు వదిలేయకుండా భక్తులకు అసౌకర్యంగా గోదావరి పరిసర ప్రాంతం పరిశుభ్రంగా ఉంచడానికి చెత్తకుండీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, కార్యదర్శి సత్యనారాయణ, ఆలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-అవగాహన సదస్సు నిర్వహించిన ఎంపిడిఓ**

కాళేశ్వరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లాస్టిక్ అవగాహన సదస్సు కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి వ్యక్తి వివిధ రకాల ప్లాస్టిక్ వాడడం వల్ల భూమిపైన ప్లాస్టిక్ పొరలాగా ఏర్పడుతుందని దాని వలన ప్రజలు పలు రకాల రోగాల భారిన పడుతూ క్యాన్సర్ లాంటి జబ్బులు వస్తాయని అన్నారు. కావున సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వ్యాపార సంఘం అధ్యక్షులు గందెసిరి మధు, రేణికుంట్ల శ్రీనివాస్, మాచర్ల అరుణ్, సయ్యద్ ఇమ్రాన్, గణపతి రెడ్డి, వైన్‌షాప్ నిర్వాహకులు చకినారపు సమ్మయ్య, హోటల్ యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షమే

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బంధు సాయిలు**

**-ఏచూరి లేని లోటు భారత సమాజానికి తీరనిది**

**-కాటారంలో సిపిఎం పార్టీ మండల ప్రథమ మహసభ**

కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం పార్టీ కాటారం మండల కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలో గురువారం మండల ప్రథమ మహసభను బొడ్డు స్మరణ్ అధ్యక్షతన జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సంతాపం ప్రకటించిన అనంతరం నిర్వహించుకోవడం జరిగింది. మహసభకు పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిల్, జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పోలం రాజేందర్ ముఖ్య అతిధులుగా హజరై మాట్లాడారు. సీతారం ఏచూరి ఆశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, విద్యార్థి, యువజన, కార్మిక, శ్రామిక, రైతాంగ ప్రజల సమస్యలపై నూతన కార్యక్రమాలను రూపొందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరు శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు ఇస్నం మహేందర్, బొడ్డు స్మరణ్, మల్లేశ్వరి, బొడ్డు కిషోర్‌లతో పాటు పార్టీ శాఖ కార్యదర్శిలు శాఖ సభ్యులు 50మంది పాల్గొన్నారు.



## పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ

**-కాటారంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకల ఐలమ్మ అని రజక సంఘం నాయకులు కొనియాడారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి ప్రధాన కూడలిలలో చాకలి ఐలమ్మ 129వజయంతిని పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ..భూమి కోసం భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎదురొడ్డి పోరాట స్ఫూర్తిని చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో ఐలయ్య, శంకర్, మహేందర్, శ్రీను, రమేష్, సురేష్, రజనీకాంత్, లింగయ్య, రాజయ్య, పవన్, హరీష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త

జిల్లాలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు అమ్మ కోసం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం ఐడిఓసీ కార్యాలయంలోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించి అమ్మ కోసం యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ అమ్మ కోసం యాప్ ద్వారా హైరిక్స్ గర్భిణీ స్త్రీల మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్స్ తెలియజేయటం జరుగుతుందని, ప్రతి 20 రోజులకు ఒక సారి ఈయ ఆప్ ద్వారా వివరాలు తెలియజేయటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాధపడుతున్న రక్తహీనత, రక్తపోటు, డయాబెటిస్, జాండీస్, గర్భిణీ సమయంలో పసకలు, క్షయవ్యాది, జ్వరం, హెచ్ఐవి, మెంటల్ హెల్త్, పిండం బరువు పెరగకపోవటం, ఫిట్స్ బ్లీడింగ్ విత్ 20 వీక్స్ మొదలగు ప్రమాదకరమైన పరిస్థితుల నుండి గర్భిణీలను ఎలా రక్షించాలని అనే పద్దతులను ప్రతి 20 రోజులకు ఒకసారి ఈ యాప్ ద్వారా ఏఎన్ఎంలకు తెలియజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డాక్టర్ రోహిణి, డాక్టర్ మౌనిక, పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దూరం

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక**

**-ప్రతాపగిరిలో అవగాహన, ఉచిత వైద్య శిబిరం**

కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దూరమవుతాయని కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. గురువారం కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాలను గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఉచిత వైద్య శిభిరంలో స్వచ్ఛతాహి సేవ పక్షోత్స వాల కార్యక్రమాలలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, గ్రామ పంచాయతీ సెక్రటరీ శంకర్, స్వరూప, ఆశ, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త



సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఎస్పీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మన ప్రతికగా నిలిచారని అన్నారు. ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డీఎస్పీలు సంపత్‌రావు, రాంమోహన్‌రెడ్డి, నారాయణనాయక్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం ప్రీ స్కూల్స్‌గా మార్పు చేసి ప్రారంభించిందని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. గురువారం అయినవోలులోని అంగన్వాడీ కేంద్రాన్ని జాతీయ పోషణ మాసంలో భాగంగా సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ పోషణ అభియాన్ మాసంలో భాగంగా ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు. మీ అందరికీ పిల్లలకు అందరికీ పౌష్టికాహారం పెడుతున్నారని మీరు ఏదైతే తీసుకుంటున్నారో కరెక్ట్‌గా తీసుకుంటున్నారో లేదో అనే విషయం శాఖాపరంగా మాకు ఎప్పుడు సమాచారం ఇస్తుంటారని మీరందరూ కూడా మంచి అవగాహనతో ఉండాలని, ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శన చూసి ప్రతి ఒక్కరూ మీకు ఏమైనా అనుమానాలు ఉంటే టీచర్ను అడిగి తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తాసీల్దార్ మరియు ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వరమే నాయ్యం అందించండి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:




పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్‌లోఉన్న ప్రధాన కేసుల దర్యాప్తు వాటి పురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం ఉవ్వడంలో గల ప్రధాన కారణాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డిసిపిలు, సంజీవ్, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## నేడు పర్యావరణ పర్యాటక ఉత్సవాలు

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27ను పురస్కరించుకొని జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. పర్యాటకం-శాంతి అనే అంశం పై జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యాటకంపై అవగాహన కల్పించడానికి పాఠశాల నుండి ఉన్నత విద్యా స్థాయిలో ఏకో టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేశామని, మరిన్ని విద్యా సంస్థలు రిజిస్ట్రేషన్‌లు చేసుకుంటున్నామని తెలిపారు.

**నేడు హరితా కాకతీయలో...**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27శుక్రవారం నక్కలగుట్టలోని హరిత హోటల్‌లో ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజీ తెలిపారు. పర్యాటక రంగంపై అవగాహన కోసం గురువారం హెరిటేజ్ వాక్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ పేరును యధావిధంగా కొనసాగించాలి

పర్వతగిరి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల సభ్యులందరూ పొట్టి శ్రీరాములు పేరును మార్చకూడదని తెలియజేస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారం పూర్ణచందర్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములుగా పేరకు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిటీ పార్టీ కోరిరను పురస్కరించుకొని పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీలు అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆర్యవైశ్యులుగా ఖండిస్తున్నామన్నారు. పేరు మార్చకూడదని ఉద్దేశంతోనే గురువారం పర్వతగిరి మండల కేంద్రంలోని చౌరస్తా నుండి తాసీల్దార్ ఆఫీస్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించామని అన్నారు. అంతేకాకుండా తాసీల్దార్ వెంకటస్వామికి వినతిపత్రాన్ని అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల కార్యదర్శి పుల్లూరి భిక్షపతి, గ్రామ అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్, ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు దారం రాము, దుబ్బ రాజేశ్వర్, దొడ్డ రమేష్, దేసు రాము, విజయ్ పూర్ణచందర్, ఈగ శ్రీనివాస్, దారం వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటేశ్వర్లు, పాలారపు లక్ష్మీనరసింహయ్య, బుద్ద ఉపేందర్, చంద శ్రీనివాస్, నరేష్, చీదరసాయి గణేష్, దారంచంద్రశేఖర్, ధర్మని సంతోష్, వేములపల్లి వేణుగోపాల్, దొడ్డ శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో ఐలమ్మ జయంతి వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :



చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించామని ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.కవిత తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.మధుశ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.మధు మాట్లాడుతూ ఐలమ్మ అణగారినవర్గాల కోసం వెట్టిచాకిరి విముక్తికోసం నిజాం నిరంకుశ పాలనకు, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.కె.భాగ్యలక్ష్మీ, డా.జ్యోత్స్న, డా.ఎ.రవీందర్, డా.కుమారస్వామి, డా.రామ్మోహన్, అన్నపూర్ణ, డా.సుజాత, డా.సంధ్య, డా.కవిత, డా.విజయ, డా.గుగులోతు కవిత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**- నిత్య పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ..:** నిత్యపోరాట స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ బిసి సెల్ ప్రాంగణంలో సెల్ సంచాలకులు ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిసభకు ముఖ్య అతిథిగా పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరంబోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డా.బి.రమ, డా.ఎన్.సుదర్శన్, కె.అనితారెడ్డి, టి.యాదగిరిరావు, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య మహ్మద్ ముస్తాఫా, డా.బి.రాధిక రాణి, డా.కె.బిక్షాలు తోపాటు పరిశోధకులు, విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఐలమ్మ జయంతి వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపాల్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.రమేష్, ఎ.ఆర్.అశోక్‌బాబు, అధ్యాపకులు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## ఉరి వేసుకుని యువతి మృతి

శాయంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మండలం గట్లకానిపర్తి గ్రామానికి చెందిన యువతి ఇంట్లో ఉన్న ఫ్యానుకు ఉరివేసుకొని మరణించినట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు బొమ్మకంటి ఊహ, భర్త సురేష్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని అన్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతురాలు తల్లి మేకల ఇంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని ఎస్సై అన్నారు.

## ముగిసిన రెండురోజుల జాతీయ సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :



బయోటెక్నాలజీ రంగంలో యువ శాస్త్రవేత్తల అవసరం ఉందని డా.రీతుశర్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అనిమల్ బయోటెక్నాలజీ డైరెక్టర్ అన్నారు. కేయూ జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెసెంట్ ట్రెండ్స్ ఇన్ అనిమల్ బయోటెక్నాలజీ అంశంపై జరిగిన రెండురోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ అనిమల్ బయోటెక్నాలజీ డైరెక్టర్ డా.రీతుశర్మ హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా బయోటెక్నాలజీ రంగానికి అధిక ప్రాధాన్యత ఉందని, కానీ పరిశోధనల్లో ఈ రంగం కొద్దిగా వెనుకబడి ఉన్నందున దేశానికి యువ పరిశోధకుల అవసరం ఉందన్నారు. అనేక రకాల పోషక పదార్థాలు జంతువుల నుంచి వచ్చే పాలు, ఇతర పదార్థాలలో ఉన్నాయని, వీటిపై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. విశిష్ట అతిథులుగా యుజీసీ కౌఆర్డినేట్, ప్రొ.మల్లికార్జున్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సెమినార్‌లో భాగంగా ఇతర యూనివర్శిటీల నుంచి వచ్చిన బయోటెక్నాలజీ రంగంలో మంచి మంచి పరిశోధనా పత్రాలను సమర్పించిన వారికి అభినందనలు తెలిపారు. సెమినార్ నిర్వాహకురాలు జువాలజీ విభాగం హెడ్ ప్రొ.శమిత మాట్లాడుతూ రెండురోజుల సెమినార్ మొత్తం 12వివిధ యూనివర్శిటీల నుంచి పరిశోధకులు పాల్గొన్నారని, 50కిపైగా ఓరల్ ప్రజంటేషన్స్, 50కి పైగా పోస్టర్ ప్రజంటేషన్‌లు జరిగాయని అన్నారు. ఎన్ఐఎన్‌నుంచి డా.రాజేందర్, ఎంబిటీ నుంచి డా.పర్వ శ్రీనివాస్, పెరుగు శ్యాం ప్రసంగించిన అంశాలు పరిశోధకులను ఆకట్టుకున్నాయని తెలిపారు. బెస్ట్‌ఓరల్ ప్రజంటేషన్ బెస్ట్ పోస్టర్ ప్రజంటేషన్ అవార్డులుకూడా పరిశోధక పత్రాలు సమర్పించిన వారికి చివరగా ముఖ్య అతిథి డా.రీతుశర్మ అందచేశారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు ప్రొ.వెంకయ్య, ప్రొ.నారాయణ, డా.ఎం.ఇస్తారి, డా.ఖనీజా ఫాతిమా, డా.సుజాత పాల్గొన్నారు.

## శాయంపేట విద్యాశాఖ అధికారిగా జి.భిక్షపతి


శాయంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వుల మేరకు శాయంపేట మండల విద్యాశాఖ అధికారిగా గంగిరేణి గూడెం ప్రధానోపాధ్యాయుడు జి.భిక్షపతి ఎమ్మార్సీ లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాధికారిగా విద్యార్థుల విద్యాభివృద్దికి కృషి చేస్తానని తెలిపారు.

# రామలింగేశ్వరుడి సాక్షిగా పాలంపేట

**గాయత్రి వీఓ సంఘంలో రూ.2.16 లక్షలు స్ట్రాడింగ్**
**గుట్టుచప్పుడు కాకుండా డబ్బులు డ్రా చేసుకున్న వీఓ లీడర్లు**
**విచారణకు డీపీఎంను ఆదేశించిన పీడీ సంపత్ రావు**
**కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కు మెమో జారీ చేసిన ఎంఎస్**
**వీఓ సంఘం డబ్బులు కాజేసి 18 నెలలు కావస్తున్న వైనం**
**ఆందోళనలో గాయత్రి వి.వో సంఘం కమిటీ సభ్యులు**
**డబ్బుల అక్రమాలలో అవినీతి పరులపై చర్యలు తప్పవు**
**ములుగు జిల్లా డీఆర్డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ సంపత్ రావు**


Assistant Project Manager

*ములుగు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :* ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో విఓ మార్కెట్ కమిటీ కమిషన్ డబ్బులు రూ 2 లక్షల 16 వేలు వీఓ అధ్యక్షురాలు, సెక్రటరీలు సీసీ సమ్మక్కతో కుమ్మక్కై కాజేసినట్లు తెలిసింది. ఈ విషయమై విఓ కమిటీ ఏపీఎంకు ఫిర్యాదు చేయగా ఈ నెల 19 వ తారీఖున సంబంధిత సీసీకి మెమో జారీ చేశారు. వివరాలలోకి వెళితే.., పాలంపేట గ్రామానికి చెందిన గాయత్రి వీఓ గ్రూపు అకౌంట్లో 2019, 2020 సంవత్సరానికి చెందిన ధాన్యం కొనుగోలు కమిషన్ డబ్బులు రూ. 2 లక్షల 16 వేలు జమ అయ్యాయి. డబ్బులు జమ కాగానే ఎవరికి తెలియకుండా అందుకు బాధ్యులైన విఓ లీడర్, సెక్రటరీలు డబ్బులను మార్చి 2023న డ్రా చేసుకున్నారు. ఈ విషం తెలిసిన బుక్ కీపర్ హైమాతో పాటు పలువురు కమిటీ సభ్యులు వీఓ లీడర్లను, సెక్రటరీలను అకౌంట్లో డబ్బులు జమ అయినట్లు తెలిసింది. వాటిని విడిపించి మాకు ఇవ్వండి అని కోరగా, వారు డబ్బులు రాలేదని, వస్తే మేము ఎందుకు ఇవ్వం అని బుకాయించారు. ఈ విషయాన్ని దాదాపు ఏడాది కాలంపాటు కమిటీకీ తెలియనీయలేదు. ఇంతలో వీఓ అధ్యక్షురాలు మారగా డబ్బులు డ్రా చేసుకున్న విషయం బయటికి వచ్చింది. కానీ ఆ డబ్బులు విడిపించి కమిటీ సభ్యులకు ఇవ్వాల్సి ఉండగా వారు ఇవ్వకుండా వారి స్వంతానికి వాడుకున్నట్లు తెలిసింది. అయితే డబ్బుల విషయమై కమిటీ సభ్యులు వివో లీడర్లను నిలదీయగా అట్టి డబ్బులను డ్రా చేసి మీ సీఏకు అందజేశామని తెలిపినట్లు సమాచారం. ఈ విషయంపై గాయత్రి వీఓ గ్రూపు వారు రాతపూర్వకంగా సంబంధిత అధికారులకు తెలియపరిచారు. వారు ఈ విషయమై పై అధికారులకు తెలియజేసినట్లు తెలిసింది. వీఓ గ్రూపు అకౌంట్లో పడిన డబ్బులను డ్రా చేయడానికి వీలులేదు. వచ్చిన డబ్బులను ఎవరి అకౌంట్లో వారికే కొట్టాల్సి ఉంటుంది లేదా చెక్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అలా కాకుండా నేరుగా అకౌంట్లోని నుండి డబ్బులు డ్రా చేసి కమిటీ వారికి ఇవ్వకుండా వారే స్వంతానికి వాడుకున్నట్లు గా దీనిని బట్టి తెలుస్తుంది. ఈ తతంగమంతా గ్రామంలోని మరో వివో గ్రూపుకు తెలియడంతో ఆ డబ్బుల్లో తమకు కూడా సగం రావాలని గొడవకు దిగడంతో గాయత్రి వీఓ కమిటీ సభ్యులకు తెలుపకుండానే రూ. 86,600 లు జనయిత్రి వీఓ కు నేరుగా క్యాష్ రూపంలో చెల్లించారు. ఈ విషయమై ఫిర్యాదు చేసి సుమారు 5 నెలలు గడిచినప్పటికీ తమకు ఎలాంటి న్యాయం జరుగలేదని కొంత మంది తెలిపారు. అయితే అధికారుల చొరవతో రూ. 86 వేలు, ఓ సారి రూ. 59 వేలు విఓ అకౌంట్లో జమ చేసినట్లు తెలిసింది. మిగతా రూ. 71 వేలు అకౌంట్లో జమచేయాల్సి ఉండగా ఇంత వరకు జమ చేయలేదు. కాగా ఏపీఎం రవి మెమోలో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. పాలంపేట గాయత్రి గ్రామ సమైక్య 2019, 2020 సంబంధించిన ఖరీఫ్, రబీ మార్కెటింగ్ కమీషన్ విషయంలో కమ్యూనిటీకి, కమిటీ వారికి డబ్బులు అప్పజెప్పుట జరిగి ఆలస్యం గురించి వివరణ కోరుతూ వెన్నెల మండల సమైక్య పరిధిలో గాయత్రి గ్రామ సమైక్య పాలంపేట గ్రామం 2019, 2020 సంవత్సరం నందు ఖరీఫ్, రబీ నిర్వహించినటువంటి పీపీసీ నిర్వహణ కమిటీ వారికి 24 నవంబర్ 2022 నాడు డీఆర్డీఓ చేత రూ. 1 లక్ష 33 వేల 796 మరియు 4వ తారీఖు జనవరి 2023 డీఆర్డీఓ మార్కెటింగ్ చేత రూ. 68,573 లు వచ్చినటువంటి అమౌంట్ గాయత్రి గ్రామ సమైక్యకు డీఆర్డీఓ, డీఆర్డీఏ ములుగు చేత ట్రాన్స్ ఫర్ ద్వారా అందుకోబడింది. ఇట్టి అమౌంట్ గ్రామ సమైక్య 2019, 2020 సంవత్సరానికి గాను మార్కెటింగ్ కమిటీ వారికి ఇవ్వలేదని ఫిర్యాదు చేసినారు. అదే విధంగా 27 మార్చి 2023 నాడు టీఆర్ 0057014 గల నెంబర్కు రూ. 2 లక్షల 15 వేల 360 లు విత్ డ్రా చేశారు. ఇట్టి సొమ్ము ఎవరి చేత డ్రా చేయబడిందని, పంపిణీ గల వివరాలను పూర్తి సంబంధిత కాపీ, ఓచర్, జిరాక్స్ కాపీలతో జత చేసి ఇవ్వాల్సిందిగా మండల సమైక్య తరపున ఆదేశించడం జరిగింది.

**స్ట్రాడింగ్‌పై విచారణకు ఆదేశించాం : డీఆర్డీఓ పీడీ సంపత్ రావు**

పాలంపేట గ్రామంలోని గాయత్రి వీఓ సంఘంలో ఆర్థిక లావాదేవీలలో జరిగిన అవకతవకలు మా దృష్టికి వచ్చిందని, ఈ విషయమై మండల స్పెషలాఫీసర్ బాలస్వామిని విచారణకు ఆదేశించామని డీఆర్డీఓ పీడీ సంపత్ రావు తెలిపారు. ఈ విషయంలో డిటైల్డు ఎంక్వైరీ చేయిస్తామని ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. పాలంపేట వీఓలో జరిగిన స్ట్రాడింగ్ విషయమై విచారణ జరిగిన అనంతరం నిజ నిరూపణలో ఎవరు బాధ్యులని తేలితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వివరణ ఇచ్చారు.

## హలో విద్యార్థి చలో హైదరాబాద్

**ఎస్ఎఫ్ఐ మండల నాయకులు దీకొండ భరత్**
*ములుగు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి మహాగర్జన చలో హైదరాబాదును జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ ములుగు మండల నాయకులు దీగొండ భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్‌షిప్‌ను ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని అదే విధంగా గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని రాష్ట్ర వ్యాప్తంగా డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జగన్నాథం, నవీన్, డిగ్రీ కళాశాల కార్యదర్శి వంకాయల రంజిత్, రాము, లక్ష్మణ్, అరవింద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ ఎంఈఓగా ప్రభాకర్

**సన్మానించిన ఉపాధ్యాయులు**
*వెంకటాపూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండల విద్యాశాఖ అధికారిగా పాలంపేట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి ప్రభాకర్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ఎంఈఓ సామల శ్రీనివాసులును సైతం శాలువాలతో, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, పీఆర్టీయు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అడివర్ల రాజయ్య, కమలాకర్, రాష్ట్ర బాధ్యులు పెండ్యాల సతేంద్రం, వేల్పుగొండ రవీందర్, రమేష్‌లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర్, రాధిక, నల్లగుంట ప్రధానో పాధ్యాయు రాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, బండి సురేష్, ఎస్టీయు మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎంఐసీ కో ఆర్డినేటర్ కరుణాకర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ స్వాతి, సీఆర్పీలు కుమార్ పాడియా, అల్లం దేవి, గుగులోతు దేవేందర్, ఆఫీస్ అటెండర్ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

## రామప్ప దేవాలయాన్ని కాపాడుకోవాలి

**ప్రపంచ వారసత్వ సంపదకు సమీపంలో**
**ఓపెన్ కాస్ట్ మైనింగ్ బ్లాస్టింగ్ లు చేపట్టరాదు**
**సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం వ్యవహరించాలి**
**లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం**
**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు**



**ములుగు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు అన్నారు. ఇటీవల రామప్ప దేవాలయం వర్షాలకు కురువడం, గొల్లల గుడిని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి గుప్తనిధుల కోసం శివలింగాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. వెంకటాపూర్ మండలంలో 1027 ఎకరాల భూముల్లో ఓపెన్ కాస్ట్ చేపట్టాలని గత కాంగ్రెస్ ప్రభుత్వం 2012 వ సంవత్సరంలో ప్రయత్నించిందని. ప్రస్తుతం సింగరేణి ద్వారా భూసేకరణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసిందని తెలిపారు. ఇది సుప్రీం కోర్టు గైడ్ లైన్స్‌కు విరుద్ధంగా ఉందని, రామప్ప దేవాలయం వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్‌కు 5 కిలో మీటర్ల దూరం లోపే ఉందని ఆయన పేర్కొన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం 5 కిలోమీటర్ల లోపల ప్రపంచ వారసత్వ సంపద ఉంటే ఎలాంటి ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ చేపట్టరాదనే నిబంధన ఉందని ఆయన తెలిపారు. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం సింగరేణి ఓపెన్ కాస్ట్ పనులు చేపట్టాలని, నిబంధనలు అతిక్రమిస్తే తాము ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. గని అభివృద్ధికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, స్థానికంగా ఉద్యోగాలు లభిస్తాయని, భూములు కోల్పోయిన వారికి ఇళ్లు, పరిహారం వస్తుందని తెలిపారు. ఇది మంచిది అయినప్పటికీ ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. గతంలో దేవాదుల సొరంగం పనులు రామప్ప దేవాలయం పరిసరాల నుండి వెళ్తుంటే ఆ బ్లాసింగ్‌కు రామప్ప దేవాలయానికి ప్రమాదం పొంచి ఉందని, ఆందోళన చేయగా సిఎం కేసిఆర్ పనులు నిలిపి వేశారని ఆయన గుర్తు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం వెంకటాపూర్ మండలంలో ఓపెన్ కాస్ట్ పనులు చేపట్టేందుకు సర్వే జరిపారని, తిరిగి ఓపెన్ కాస్ట్ పనులు చేపడితే బ్లాస్టింగ్‌లు చేపట్టక తప్పదని దీనితో వచ్చే ప్రకంపనల కారణంగా రామప్ప దేవాలయానికి ప్రమాదం పొంచి ఉందని ఆయన తెలిపారు.

## నేటి మహిళా లోకానికి చాకలిఐలమ్మ ఆదర్శం

**-కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు**

**పర్వతగిరి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** నేటి మహిళా లోకం చాకలి ఐలమ్మ విరోచిన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మహిళలపై ఎదురయ్యే దురాగతాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో సబ్బండ వర్గాల ఆత్మగౌరవం ప్రతీక తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మ అని అన్నారు. శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, తెలంగాణ తెగువను దేశానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, అనిల్‌రావు, పిన్నింటి సునీల్‌రావు, సొసైటి డైరెక్టర్ జూలపల్లి గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

### ఇంటి చుట్టు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
### ఎక్కువ కాలం నీరు నిల్వ ఉంచకూడదు
### జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిలవ కుండా చూసుకోవాలని, పసర అభ్యుదయ కాలనీ వాసులకు అవగాహన కల్పించామని గురువారం జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య అన్నారు. సకాలంలో సరియైన నివారణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని అప్పయ్య అన్నారు. ప్రస్తుత వర్షాకాలం మధ్యలో ఉన్నప్పటికీ ఆరోగ్యశాఖ తరుపున కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తతే అవసరమని అవగాహన కల్పిస్తూ పసర గ్రామపంచాయతీలో ఆవరణంలో డాక్టర్ సుహాన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిభిరాన్ని డిఎంహెచ్ఓ పరిశీలించడం జరిగింది. అప్పటివరకు 52 పేషెంట్లను పరీక్షించగా అందులో ఐదుగురికి జ్వరాలతో బాధపడుతున్నట్లు నమోదు చేయడం జరిగింది. వారికి మలేరియా అర్డిటి డెంగ్యూ అర్డిటీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. తర్వాత అభ్యుదయ కాలనీలో గల రెండు వీధులలో ఇంటింటికి వైద్య సిబ్బందితో కలిసి ప్రతి ఇంటి ఆవరణలో నీటితో నిల్వ ఉన్న పాత్రలలో లార్వా గురించి ఆరా తీసి చూసిన 15 ఇళ్లల్లో 10 ఇళ్లల్లో లార్వా ఉండడం గమనించి కుటుంబ యజమానులకు అవగాహన కల్పించి దోమలు పెరగడానికి గల కారణం మన ఇంటి ఆవరణలో ఉంచే గోలల్లో తొట్లల్లో డ్రమ్ములలో వాడిపడేసిన టైర్లలో ప్లాస్టిక్ గ్లాసులలో పెరుగుతాయని కాబట్టి ప్రతి మూడు నుండి నాలుగు రోజులు లార్వాను గమనించి నీటిని పడబోయాలల్సిందిగా కాలిని ప్రజలను ఉద్దేశించి డిఎంఎన్హెచ్ఓ మాట్లాడుతూ వర్షాకాలంలో చికెన్



గున్యా డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉందని ప్రజలు సురక్షితంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇంటి ఆవరణంలో మురుగు కాలవలలో నీరు నిలవకుండా చూసుకోవాలని, తేమ పెరగడంవలన జలుబు రాకుండా ఉండాలంటే వర్షంలో తడవకుండా ఉండడంతో పాటు, తరచూ చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా కడుక్కోవాలి. ఆ ఎక్కడ జ్వరం ఎక్కువ రోజులపాటు ఉంటే తప్పనిసరిగా పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని టెస్టులు చేయించుకోవాలని, వైద్యుల సలహాలు పాటించాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. శుక్రవారం నేటి నుండి జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలో శ్యామ్‌మామ్ పిల్లల పరీక్షించే కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ కాలనీలో గల అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి పిల్లలను పరీరక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుహానా, అంగన్వాడీ సూపర్‌వైజర్ టీచర్స్ మరియు ఏఎన్ఎం సంపూర్ణ ఆశలు పాల్గొన్నారు.

## నేషనల్ పెన్షన్ స్కీంపై అవగాహన

<u>ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :</u>




కేయూ సెనెట్‌హాల్‌లో బోధన బోధనేతర ఉద్యోగుల ప్రయోజనార్థం విశ్వవిద్యాలయ బోధన బోధనేతర సంఘం సంయుక్తంగా నేషనల్ పెన్షన్ స్కీం పై అవగాహన కోసం ఏపీలోని ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్యులు ఆచార్య ఎన్.ఉదయభాస్కర్‌తో ఏర్పాటు చేసిన సమావేశం ఆలోచనల మేరకు విశ్వవిద్యాలయ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలులోఉన్న బోధనా బోధనేతర ఉద్యోగుల విన్నపం మేరకు ఉద్యోగుల ప్రయోజనార్థం ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యుటరీ పెన్షన్ నుంచి నేషనల్ పెన్షన్ స్కీం మారడానికి దానికి సంబంధించిన విధి విధానాలు, లోగుపాట్లు అధ్యయనం చేయడానికి కామర్స్ విభాగ ఆచార్యులు ఆచార్య కె.రాజేందర్ చైర్మన్‌గా, సభ్యులుగా ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, డా.ఎం.ఇస్తారి, డా.బి.నాగరాజు, ఫైనాన్స్ఆఫీసర్ తోటరాజయ్య, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము నేతృత్వంలోఒక కమిటీని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లా౽ ఒడ్డి వేశారు. కమిటీ వివిధ యూనివర్శిటీలలో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధివిధానాలు, లోటుపాట్లు మారడం వల్ల వచ్చే విత్తప్రయోజనాలు, ఉద్యోగ విరమణ సదుపాయాలు, పెన్షనర్ ఫ్యామిలీ పెన్షనర్ కుటుంబ సభ్యులకు వచ్చు ఆర్థిక ప్రయోజనాలు కూలంకుశంగా పరిశీలించి తన రిపోర్టును రిజిస్ట్రార్ మల్లారెడ్డికి నేడు ఆయన చాంబర్‌లో సమర్పించారు. కార్యక్రమంలో ఆచార్య కె.రాజేందర్, ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డా.ఎం.ఇస్తారి, బి.నాగరాజు, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, సూపరింటెండెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

## మీ క్షేమమే మా లక్ష్యం...

-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

<u>ప్రభాతవార్త-సుబేదారి:</u>



వరంగల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఇండోర్ స్టేడియంలో స్వచ్ఛతాహి సేవ 2024లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ప్రతిమ కాన్సర్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తనాజీ వాకడే పాల్గొని ప్రారంభించారు.నిత్యం మహానగర పరిశుభ్రం కోసం అహర్నిశలు శ్రమించే కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.కార్మికులకు మెడికల్ కిట్‌లను మరియు మెడికల్ కార్డులను పంపిణి చేశారు.కార్మికులతో పాటు ఎమ్మెల్యే పరీక్షలు చేయించు కున్నారు.కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం పరిచిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి సొంతగూటికి చేరిన 10వ డివిజన్ నాయకుడు

<u>ప్రభాతవార్త-బాలసముద్రం:</u>



హన్మకొండ 10వ డివిజన్‌కు చెందిన పల్లపు రమేష్ గురువారం వరంగల్ పశ్చిమ ప్రజాభవన్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, టిపిసిసి ఎస్సి డిపార్టుమెంట్ ప్రధాన కార్యదర్శి ఏంఎస్‌కే బాబ్జి ఆధ్వర్యంలో నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రడెడ్డి అభివృద్దే లక్ష్యంగా అను నిత్యం ప్రజల్లో ఉంటు ప్రజాసంక్షేమామే లక్ష్యంగా పని చేస్తున్న పనులకు ఆకర్షితులైన బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రావుల మధు పాల్గొన్నారు.




## మృత్యువు కుహరాలు ....
## ఈ కూలిన రోడ్లు ...!

### అవస్థలు పడుతున్న విద్యార్థులు, ప్రయాణికులు
### పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న హైవే అధికారులు
### అదుపు తప్పితే కందకాల్లో పడాల్సిందే
### నెల దాటినా చేపట్టిన మరమ్మతు పనులు



**మేడారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలకు హైవే రోడ్డుకూలిపోయి మృత్యువు కుహరాలుగా మారాయి. ఎక్కడో మారుమూల గ్రామాల్లో రోడ్లు కూలిపోతే అధికారులు పట్టించుకోకున్నా అడిగే వారు ఎవరూ ఉండరు. కానీ జాతీయ రహదారి ప్రయాణికులతో 24 గంటలు రద్దీగా ఉంటుంది. మండల కేంద్రంలోగల ప్రధాన రోడ్డు గత నెలలో కురిసన వర్షాలకు బాగా కొట్టుకుపోయి పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. తాడ్వాయి కళాశాల విద్యార్థులు రోడ్డు వెంబడి నడవాలంటే భయపడుతున్నారు. రోడ్డు వెంబడి వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి కందకాల్లో పడితే కాళ్లు విరగాల్సిందేనని అంటున్నారు. అంతే కాకుండా తీవ్రంగా గాయపడితే మృత్యువాత పడాల్సిందేనంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైవే అధికారులకు రోడ్డు కొట్టుకుపోయిన గొయ్యి పడిన విషయం చూశారు. ఇప్పటి వరకు రోడ్డు విషయాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కళాశాల విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే ఇక ఏ సమస్యలు పట్టించుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొట్టుకుపోయిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. చాలా మంది కందకాల్లో పడి తీవ్రంగా గాయపడిన దాఖలాలున్నాయని ఆరోపిస్తున్నారు. హైవే అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రజలు, ప్రయాణికుల ప్రాణాలతో అధికారులు చెలగాటమాడుతున్నారని సర్వత్రా విమర్శిస్తున్నారు.

## కేయూ డిగ్రీ పరీక్ష రుసుము నోటిఫికేషన్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

నవంబరులోజరుగు కేయూ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్‌కు సంబంధించిన పరీక్షా ఫీజు నోటిఫికేషన్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డా.తిరుమలదేవి గురువారం విడుదల చేశారు. అపరాధ రుసుము లేకుండా అక్టోబరు 5వ తేదీవరకు, అపరాధ రుసుము రూ.50తో అక్టోబరు 15వరకు చెల్లించవచ్చునని నోటిఫికేషన్‌లో తెలియచేశారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని పేర్కొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం



**ప్రభాతవార్త-బాలసముద్రం:** డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.తమ డిపో పరిధిలోని జమ్మి కుంట, ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలావరంగల్, హనుమ కొండ, హసన్‌పర్తి, కమలాపూర్, వరంగల్, హనుమకొండ, కాజీపేట మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధికి వారి సౌకర్య వంతమైన ప్రయాణం కొరకు తగు సూచనలు,సలహాలను అందించాలని కోరారు. ఇందుకోరకు శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని 9959226049కు ఫోన్ చేయాలని డిఎం తెలిపారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి

### జిల్లా డిప్యూటీ డియంహెచ్వో ప్రమీలరావు

**మహబూబాబాద్,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**

వైద్యులు సమయ పాలన పాటించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా డిప్యూటి డియంహెచ్వో ప్రమీలరావు అన్నారు. గురువారం యూపిహెచ్సిని, బస్తి దవాకానాను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలని ఫార్మసిస్టులకు సూచించారు. డ్రగ్స్ స్టోర్‌ను పరిశీలించి మందులను ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలని ఎమర్జెన్సీ డ్రగ్స్ అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. స్టాఫ్‌కు సీజన్‌లో వచ్చే వ్యాదులకు పరీక్షలు నిర్వహించి తగు మందులను ఇవ్వాలని సూచించారు. బస్తీ దవాఖానాలో ఎమర్జెన్సీ మందులైన పాముకాటు టిటిలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, దీర్ఘకాలిక వ్యాదులైన టిటి, లెప్రసికి మందులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ గీత, సూపర్‌వైజర్ పుష్పలీల, ఫార్మసిస్ట్ సృజన, స్టాఫ్‌నర్సు భవాని, రాజేందర్, శారధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రమదోపిడికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి ఐలమ్మ

### జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్



**మహబూబాబాద్,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**

శ్రమదోపిడికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో జిల్లా స్థానిక సంస్థల అధికారి లెనిన్ వత్సవ్‌టోప్పోతో కలసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డేవిడ్ మాట్లాడుతూ నాడు నిరంకుశ రజాకర్లకు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రజక కులంలో జన్మించి భూమిక కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం శ్రమదోపిడిని అరికట్టేందుకు 75ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదురించి పోరాడిందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా సమస్యలకు పరిష్కారం రాబట్టుకోవాలన్నారు. రజక సంఘం ప్రతినిధులు కోరిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, అజయ్‌సారథి, శ్రీనివాస్, వెంకన్న, ఉప్పలయ్య, గోపాల్, సత్యనారాయణ, కిషన్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిఖార్సయిన తెలంగాణ వాది కొండ లక్ష్మణ్ బాపూజి



**మహబూబాబాద్,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**

ఆనాడు నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిలో కొండా లక్ష్మణ్ బాపూజి ఒకరని చెప్పక తప్పదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నేటి కొమురంభీం జిల్లాలోని వాంకిడి గ్రామంలో 1915లో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం ఆసిఫాబాద్‌లో చేశారు. అనంతరం న్యాయశాస్త్ర విద్యను హైద్రాబాద్‌లో పూర్తి చేసి న్యాయవాద వృత్తిని చేపట్టారు. చిన్నతనం నుండి రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటు బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా నిలిచారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు అనేకమందిని ఏకతాటిపైకి తీసుకొచ్చి తెలంగాణ నినాదాన్ని బలంగా వినిపించారు.

### రాజకీయ ప్రస్థానం:

మొదటగా ఆసిఫాబాద్ నుండి 1952లో కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. తదనంతరం అనేక మంత్రి పదవులు చేపట్టి డిప్యూటి స్పికర్‌గా కూడా విదులు నిర్వహించారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఏర్పాటుకై తన పదవిని సైతం త్యాగం చేశారు. 1973లో పి.వి నర్సింహారావు తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాయకుల కుట్రకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం చేజారింది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఒప్పుకున్నా అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి ఉమాశంకర్ దీక్షిత్ జలగం వెంగళ్‌రావు పేరు సూచించారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ గవర్నర్ పదవి ఇస్తామని చెప్పినా ఆ పదవిని తిరస్కరించారు.

**1969లోనే మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజి**

**తెలంగాణ ఏర్పాటుకు నిరంతరం కృషి**

**నేడు కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి**

### తెలంగాణ ఉద్యమ ప్రస్థానం:

తొలి, మలిదశ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1996లో మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచి తెలంగాణ పీపుల్స్ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటుతూ వచ్చారు. తెలంగాణలోని మేధావులందరితో తన గృహంలోనే సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమానికి ప్రణాళికలు రూపొందించారు. తన గృహం జలదృశ్యం లోనే తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించింది. 96సంవత్సరాల వయసులో కూడా విపరీత చలిలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేశారు. వారు తెలంగాణ రాష్ట్రఏర్పాటుకు యనలేని కృషి చేశారని వారి కృషి ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.

## గూడూరులో కులబహిష్కరణ చేసిన రజకులు..!



**పాలకుర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో రజకులు ఓ కుటుంబాన్ని కులబహిష్కరణ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గూడూరు గ్రామంలో రజక కులానికి చెందిన రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ జ్యోతిసోమయ్య తల్లి పదిరోజుల క్రితం మృతిచెందగా, కర్మ కార్యక్రమాలైన మూడవ రోజు, పదవ రోజు దశదిన కార్యక్రమానికి కులస్తులు ఎవరూ హాజరు కాలేదని, కులపెద్దల ప్రోద్భలంతోనే తనను కుల బహిష్కరణ చేశారని బాధితుడు ఆరోపిస్తూ ఈనెల 22వ తేదీన పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు రిటైర్డు పోస్ట్‌మాస్టర్‌జ్యోతి సోమయ్య ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గతంలో సోమయ్య అతడి తమ్ముడు యాదగిరి కుమార్తె వివాహం నిమిత్తం డబ్బులు ఇవ్వగా ఆ డబ్బులు తిరిగి ఇవ్వనందున ఇద్దరి మధ్య వివాదాలునెలకొన్నట్లు సమాచారం. కాగా, సోమయ్య తల్లి మృతిచెందగా దహన సంస్కార కార్యక్రమాల నిమిత్తం తమ్ముడి కుమార్తె డబ్బులు ఇస్తానని తెలుపగా అందుకు సోమయ్య నిరాకరించినట్లు తెలిపారు. దీంతో రజక కులపెద్దలు, కులస్తులురెండు వర్గాలుగా విడిపోయి దశదినకర్మను వేర్వేరుగా జరిపించినట్లు తెలిసింది.

## నేరాల నియంత్రణలో పటిష్ట చర్యలు తీసుకోవాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త**

నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్‌స్టేషన్‌ల వారిగా నమోదైన కేసులు, దర్యాప్తు విధానం, చార్జిషీట్‌లు దాఖలు, కోర్టులో కేసులు ఏ దశలో ఉన్నాయన్న అంశాలపై ఎస్పీ గారు పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుటకు పకడ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారితో పాటు, ప్రజలను మోసం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలని, గంజాయి రవాణా, విక్రయాలపై నిఘా ఉంచాలని, దొంగతనాలు జరగకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకోవాలని, నేరాలకు పాల్పడే వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల అవశ్యకతను పోలీసులు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డీఎస్పీలు సంపత్‌రావు, రాంమోహన్‌రెడ్డి, నారాయణనాయక్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





## జాతీయ రహదారిలో అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

### వల్బపూర్ గ్రామస్తులు డిమాండ్

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన నేషనల్ హైవే సంబంధించిన బ్రిడ్జిపై రైతులు గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాల్బాపూర్ ప్రాంతంలోనే కాకుండా ఇతర ఏరియాలలో అండర్ పాసు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద మొత్తంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి గౌతం, అంబాల కుమార్, బోడ ఎల్లస్వామి, అలవాల సురేందర్, మంజుల కరుణ, శోభ, లచ్చమ్మ, స్వామి, ప్రశాంత్, ప్రసాద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## జీపీ సిబ్బందికి గుర్తింపు కార్డులు అందించిన అదనపు కలెక్టర్

**పాలకుర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మెడికల్ క్యాంపుకు జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ హాజరై జీపీ సిబ్బందికి గుర్తింపు కార్డులు, శానిటేషన్‌కిట్లు, సబ్బులు, నూనె, టవల్స్, ప్రమాద బీమా పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఆరోగ్యంగా ఉండాలని,గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా పరిశుభ్రత కార్యక్రమం, స్వచ్ఛతాహి సేవా అక్టోబరు 2వ తేదీ గాంధీ జయంతి వరకు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వసంత, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, డాక్టర్లు, వైద్యసిబ్బంది ఏపీవో మంజుల, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్, పంచాయతీ కార్యదర్శులు వెంకటాచారి జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



# బేకరీ ఉత్పత్తులపై టాస్క్‌ఫోర్స్ కొరడా

## భారీ మొత్తంలో కల్తీ, కాలం చెల్లిన పదార్థాలు లభ్యం

## రూ.8 లక్షల విలువ చేసే 196 రకాల బేకరీ ఉత్పత్తులు స్వాధీనం

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త: వరంగల్ మహానగరంలో ఫుడ్‌సేఫ్టీ విషయంలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్సును ఏసిపి మధుసూదన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో బేకరి ఐటమ్‌లు తయారు చేసే తినుబండరాలలో వాడే ఆహార ఉత్పత్తులు నాసిరకం, కాలం చెల్లినవి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు వరంగల్ నగరంతో పాటు జిల్లా నలుమూలలకు సప్లయి చేసే బేకరి ఐటమ్‌లు అమ్మే సంతోష్ కుమార్ కిరాణం అండ్ జనరల్ స్టోర్‌లో వరంగల్ టాస్క్‌ఫోర్సు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఇంతేజార్గంజ్ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. ఈ దాడుల్లో నాసిరకంతో పాటు కాలం చెల్లిన సుమారు 8 లక్షల విలువ గల 196 రకాల బేకరీ ఆహార ఉత్పత్తుల తయారీకే వాడే ఫైనాపిల్, ఆపిల్, మ్యాంగో, వివిధ పండ్ల క్రష్‌లు, పఫ్‌లపై అద్దుకుని తినే చిల్లి, టామాట సాస్‌లు, స్పైసీ కోసం వాడే ఫ్లేవరులు, పౌడర్లు, చాక్లెట్ స్టిక్‌లు, కలర్ హాట్స్, పేస్ట్ మొదలైన బేకరీలలో తయారు చేసే తిను బండారాలకు వాడే ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. దుకాణ యాజమానికి విచారణ నిమిత్తం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సమక్షంలో ఇంతేజార్గంజ్ పోలీసులకు అప్పగించారు.

### వ్యాపారస్తులకు సిపి హెచ్చరిక

ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా, కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించినా, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తప్పవని సిపి హెచ్చరించారు. ప్రముఖ బ్రాండ్‌లను మార్పు చేసి విక్రయిస్తున్న నకిలీ వస్తువులపై నిఘా పెంచామని గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్టు 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

### ప్రజలకు సిపి సూచనలు

అపరిశుభ్రత, కల్తీ ఆహారం ప్రజలు, (పిల్లల) ఆరోగ్యాన్ని చాలా వరకు దెబ్బ తీస్తోంది. కాలం చెల్లిన తినుబండారాలు, స్వీట్లు, బేకరి పదార్థాలు తిని చాలామంది అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. బయటి పదార్థాలు కొనే ముందు అందరూ కాలం, తేదీ వివరాలు తప్పగా చూసుకోవాలని, పాడైన ఆహార పదార్థాలు తినడం వలన విరేచనాలు, వాంతులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఉదర సంబంధ వ్యాధుల బారిన పడుతుంటారు. కావున సాధ్యమైనంత వరకు జంక్‌ఫుడ్ తినకుండా ఇంటి ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మన పిల్లల, కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లం అవుతామని అన్నారు.

ఈ సందర్భంగా భారీ మొత్తంలో నాసిరకం, కాలం చెల్లిన బేకరీ ఉత్పత్తులు పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్, టాస్క్‌ఫోర్సు ఇన్స్‌పెక్టర్లు రవికుమార్, రంజిత్ కుమార్, టాస్క్‌ఫోర్సు ఎస్ఐ శరత్, ఇంతేజార్గంజ్ ఎస్ఐ వెంకన్న, టాస్క్‌ఫోర్సు సిబ్బంది ఇంతేజార్గంజ్ పోలీసులన వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించారు. గ్రేటర్ వరంగల్ నగరంలో ఇంత పెద్ద మొత్తంలో కల్తీ, నాసిరకం కాలం చెల్లిన ఆహార ఉత్పత్తుల అమ్మకాలు జరుగుతున్నప్పటికీ వీటిపై ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇంత విచ్చలవిడిగా వ్యాపారులు, అమ్మకాలు జరుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.








## అపరిశుభ్రంగా పాఠశాల ఆవరణం



నడికూడ, ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావారణం అవసరం. దీని కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాల ఆవరణాలు కనపడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పారిశుద్యం పాటించాలని అధికారుల ఆదేశాలున్నా పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆరోపణలు ఉన్నాయి. వాతావారణంలో వచ్చే మార్పుల కారణంగా వైరల్ ఫీవర్లు, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారంటూ అనేక విమర్శలు ఉన్నాయి. పాఠశాలల్లో కనీసం సదుపాయాలు లేకపోవడం వల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని కంఠాత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం అంతా చెత్తా చెదారంతో బురదమయంగా కనపడుతుందని గ్రామంలోని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తున్నారు. పాఠశాల ఆవరణంలో గడ్డి పెరిగి అపరిశుభ్రంగా మారి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. విద్యార్థులకు ఆడుకోవడానికి కూడా కనీసం స్థలం లేకుండా ఉంది. ఆవరణం అంతా అపరిశుభ్రంగా మారడంతో పాములు, తేళ్ల పాఠశాల ఆవరణంలో తిరిగే ఆవకాశం ఉంది. అంతే కాకుండా పాఠశాల ఆవరణం ప్రవేటు వ్యక్తుల వాహనాలకు అడ్డాగా మారుతుందని గ్రామంలో కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు ఆహ్లాదకమైన వాతావరణం కోసం పాఠశాలల్లో పారిశుద్యం నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వీరవనిత చాకలి ఐలమ్మకు ఘన నివాళి

### పండ్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ గందె కల్పన

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 28వ డివిజన్ బట్టల బజార్‌లో రజక సెల్ జిల్లా కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్ ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేశారని అన్నారు. నిజాం నవాబులు, భూస్వాములు, జమీందార్లు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ గురించి పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం, సతీష్‌షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, డివిజన్ అధ్యక్షులు రామని సుమన్, మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు కట్ల ఈశ్వర ప్రసాద్, పిట్టచందు, శ్రీకాంత్, సదాశివుడు, రమేష్, గణేష్, లక్ష్మణ్, పూర్ణచందర్ పాల్గొన్నారు.



## నేటి తరానికి చాకలి ఐలమ్మ సేవలు స్ఫూర్తిదాయకం



వరంగల్ ఎంపి కడియం కావ్య

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త: తెలంగాణ వీరనారి, భూమికోసం, భుక్తి కోసం, రజాకార్లపై రైతాంగ సాయుధ పోరాటాలు చేసి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచినా దీరవనిత చాకలి ఐలమ్మ అని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారదా, ప్రావీణ్యతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ తెలుగు మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టారని పేర్కొన్నారు. మహనీయులను భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చేలా పరిచయం చేస్తూ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నాటి రజాకార్ల పాలనలో అణగారిని వర్గాల ప్రజలకు రైతులకు తన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి దాయకమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చాకలి ఐలమ్మ ఉనికి పూచ్చుకొని ముందుకు వెళ్తుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు చాకలి ఐలమ్మని చిన్నచూపు చూసిన దాఖలాలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాకలి ఐలమ్మ సేవలకు గౌరవంగా హైదరాబాద్‌లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి వాటి పేరు నామకరణం చేశామని, చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతకి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్‌గా నియమించుకున్నామని తెలిపారు. నాడు దొరల గడిలలో గద్దె మొలవాలనే చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్రమిత భూములపై ఉన్న దొరల పెత్తనాన్ని హైడ్రా ద్వారా కూకటివేళ్లతో ప్రక్షాళన చేస్తున్నారని పేర్కొన్నారు. మహానగరంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థాయికంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దాతలకు ప్రశంసపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...

చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నాయకులు నార్లగిరి రమేష్ అధ్యక్షతన గురువారం బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. బహుజన పోరుబిడ్డ నిజాం నియంత్రత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత ఒరుగల్లు పోరుబిడ్డ అని అన్నారు. దున్నే వాడికి భూమి దక్కాలని పండించే వాడికే పంట దక్కాలని పోరాడినుద్యమ వీరవనిత ఐలమ్మ అని తెలిపారు. బహుజన ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, శ్రీనివాస్, హరినాథ్, మోహన్, రాజు, నాయకులు సుంచు కృష్ణ, సల్వా. ఈ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

### నడికూడలో చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు

నడికూడ, ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం కమిటి హాల్ యందు చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోదురాలువాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి రాష్ట్ర కో కన్వీనర్ దుర్శెట్టి చంద్రమౌళి, రజక సంఘం గ్రామ అధ్యక్షులు దుర్శెట్టి రాజయ్య, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహేందర్, కోశాధికారి పావనపల్లి వెంకటేశ్, గౌరవ అధ్యక్షుడు వైనాల సారయ్య, ఉప్పుల సాయిలు, సంఘం నాయకులు రవి, చంద్రమౌళి, సంపత్, సంతోష్, కుమారస్వామి, ఐలయ్య, వీరస్వామి, సంపత్, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మి, కిరణ్, చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో జడ్జీ, కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ జడ్జీ జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రాంచంద్రారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్, న్యాయవాది కనపర్తి కవిత తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ చిరస్మరణీయం

**- ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో చాకలి ఐలమ్మ జయంతి 129 వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, రజక కులసంఘాల నాయకులు జిల్లా అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందుగా జ్యోతిప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా, ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ తొలి భూ పోరాటం తెలంగాణ రైతాంగ పోరాటంలో వీర వనితగా గుర్తింపు పొందిన చాకలి ఐలమ్మ ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి దాయకమన్నారు. రజాకార్ల అరాచకాలకు ఎదురుతిరిగిన ఐలమ్మ ప్రతీ మహిళకు ఆదర్శప్రాయమని తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి ఉమెన్స్ కాలేజీకి, మన జిల్లా మహిళా సమాఖ్యకు చాకలి ఐలమ్మ పేరు పెట్టుకోవడం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. 1940నుంచి 1985వరకు ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమెచూపిన తెగువ అందరికి ఆదర్శనీయం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సదా చిరస్మరణీయమని, ఆమెచేసిన పోరాటాలను విరివిగా ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ధిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీరవనిత చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను అన్ని తరగతుల పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందరన, రజకుల కుల సంఘం నాయకులు, వివిధ బీసీ కులసంఘాల నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రజకసంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని రజకసంఘం ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐలమ్మ చేసినటువంటి గొప్ప పనులు ధైర్యసాహసాలు, ఉద్యమం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. జనగామ పట్టణంలో రజక కులస్థులకు ఒక కమిటీ హాల్‌కూడా లేనందున రాబోయే రోజుల్లో ఒక కమిటీ హాల్ నిర్మించేందుకు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, స్థానిక కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత రమేష్, ఉల్లెంగులనవ్యశ్రీ నర్సింగ్, జయంతి ఉత్సవ కన్వీనర్ ఉల్లెంగుల కృష్ణ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సయ్య, శివకుమార్, నర్సింగ్, ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, పులివెందుల రాజు, లింగాల శ్రీను, ఉల్లెంగుల మధు, కొలిపాక నరసింహులు, శ్రీను, సారయ్య, సంపత్, సత్యనారాయణ, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో..:**

కొడ్వటూరు రజకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రజకసంగం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ ఆమె పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటానికి నాంది పలికిందని, నేటి సమాజం ఆమె స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రజకసంఘం సభ్యులు ఎల్లయ్య, సిద్దిలింగం, బాల్‌నర్సయ్య, కుమార్, కిషోర్, భానుచందర్, భాస్కర్, బాలసిద్దులు, రఘు, అనిల్, శివకుమార్, శ్రీధర్,రాజు, అజయ్, ప్రభాకర్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

**- దేవరుప్పులలో..:**

సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని సీపీఎం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ కాంస్యవిగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్, మంజుల, రాణి, అంజమ్మ, రెడ్డిరాజుల నారాయణ, స్వప్న, లొంక ఐలయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ నిరంతర సరఫరాకు కృషి

**- విద్యుత్ ఏడీఈ వేణుగోపాల్**

*బచ్చన్నపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*



ప్రజా అవసరాల నిమితతం రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ వినియోగంలో అంతరాయం కలగకుండా విద్యుత్ నిరంతర సరఫరాకు కృషి చేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వేణుగోపాల్ అన్నారు. మండలపరిధిలో 20లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాల నిమిత్తం రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ వినియోగంలో అంతరాయం కలగకుండా మండలంలోని వివిధ గ్రామాలలో పది అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో పది అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల హెడ్‌క్వార్టర్‌లో రెండు 100కేవీ ఏ ట్రాన్స్‌ఫార్మర్లు, పోచన్నపేటలో సింగిల్ ఫేజ్ 25కేవీ ఏ ట్రాన్స్‌ఫార్మర్, వీఎస్ఆర్‌నగర్‌లో సింగిల్ ఫేస్ 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్, కట్కూరు గ్రామంలో రెండు సింగిల్‌ఫేస్ 25కేవీ, ఆలీంపూర్ గ్రామంలో రెండు సింగిల్‌ఫేస్ 25కేవీ ఏ, కేశిరెడ్డిపల్లి గ్రామంలో రెండు సింగిల్‌ఫేస్ 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సబ్ ఇంజనీర్ అజయ్, ఎస్ఎల్ఐ సారయ్య, లైన్ ఇన్స్పెక్టర్లు దీనయ్య, అశోక్‌బాబు, లైన్‌మెన్‌లు జలంధర్, రాములు, ఈవీఎన్‌రెడినడ, ఏఎల్ఎంలు కాంట్రాక్టర్ ముసినిరాజు, కట్టర్లు ప్రవీణ్, భాను పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరసన

*బచ్చన్నపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*



నల్గొండ జిల్లాలో ఎంపీడీవో కార్యదర్శులపై చర్యలు తీసుకుంటూ కలెక్టర్‌జారీ చేసిన ఉత్తర్వులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బచ్చన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తంచేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు నరసింహాచారి మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటూ జారీచేసిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ ఎంపీడీవో వెంకట మల్లికార్జున్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో జనరల్‌సెక్రటరీ భానుచందర్, పంచాయతీ కార్యదర్శులు దేవిప్రసాద్, అనిల్, రాజు, రాజశేఖర్, భరత్, కిషోర్, రమేష్, ప్రశాంత్, ఆచార్య, రూప, చైతన్య, సౌజన్య, రేవతి, సతీష్, మధు పాల్గొన్నారు.

## రాజీపడే మార్గమే ఉత్తమం

*తరిగొప్పుల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*

మండల ప్రజలు విద్వేషాలకు పోకుండా రాజీమార్గాన్ని అలవాటు చేసుకోవాలని స్థానిక ఎస్ఐ అయ్యల శ్వేత అన్నారు. ఈనెల 28న జిల్లా న్యాయస్థానంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నందున కక్షి దారులందరూ రాజీమార్గానికి సిద్దంగా ఉండాలని కోరారు. ఒకే గ్రామంలో ఉంటూ వారు కక్షలతో ద్వేషాలకు లోనై డబ్బు, సమయం వృధా చేసుకోవద్దని, పంతాలు పట్టింపులకు పోయినట్లయితే కేసుల పాలై నష్టమే జరుగుతుంది తప్ప ఎటువంటి లాభం లేదన్నారు. లోక్ అదాలత్ సువర్ణ అవకాశాన్ని కక్షి దారులకు అందిస్తుందని, దానిని సద్వినియోగపర్చుకోవాలని ఎస్ఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## పారిశుధ్య కార్మికులకు వైద్యపరీక్షలు

*తరిగొప్పుల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది పారిశుధ్య కార్మికులకు గురువారం వైద్య ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి రాణాప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవలో పారిశుధ్య కార్మికులు బాగుంటేనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయనే లక్ష్యసాధనతో ప్రభుత్వం ముందుకు రావడం జరిగిందని, అన్ని గ్రామాలలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికులు వైద్యపరీక్ష సేవలు సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. కార్మికులకు హెల్త్‌కిట్‌తోపాటు గుర్తింపు కార్డు అందచేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మాలతి, డాక్టర్లు సుజాత, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సురక్ష - సఫాయి మిత్ర సురక్ష శివర్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*



స్వచ్ఛ సురక్ష – సఫాయి మిత్ర సురక్ష శివర్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామపంచాయతీల మల్టీపర్పస్ వర్కర్లకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామారావు నాయక్ హాజరు కాగా, ఎంపీడీవో వెంకట మల్లికార్జున్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సృజన, డా.మానస, డా.ప్రసన్న కృష్ణ, డా.శరత్ సిబ్బంది పాల్గొని పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని జీపీ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్న అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా మల్టీ పర్పస్ వర్కర్లకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు.

## నూతన మండల విద్యాధికారిని కలిసిన జేఎల్ స్కూల్ యాజమాన్యం

*తరిగొప్పుల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*



మండల విద్యాధికారిణి నెల్లుట్ల జానకి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా మండలం లోని జెఎల్‌స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పాఠశాల యాజమాన్యం గురువారం ఎంఈవో జానకిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఎంఈవో మాట్లాడుతూ మండలంలోని విద్యాసంస్థలు విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన ఉత్తమ విద్యను అందించి మండలానికి మంచి పేరు తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ జిల్లి ప్రతాప్, ప్రిన్సిపాల్ సింధు ప్రశాంతి, ఉపాధ్యాయులు కంకటి సదానందం, ప్రజ్ఞాపురం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరసన

*దేవరుప్పుల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*

నల్గొండ జిల్లాలో ఎంపీడీవో కార్యదర్శులపై చర్యలు తీసుకుంటూ కలెక్టర్‌జారీ చేసిన ఉత్తర్వులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తంచేశారు. పంచాయతీ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటూ జారీచేసిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ ఎంపీడీవో లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

*నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని ఐలమ్మ విగ్రహం దగ్గర బీసీ పవర్, బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా వివిధ బీసీ సంఘాల నాయకలు ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులా ఐక్యవేదిక నాయకులు మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, దేవోజు సదానందం, బీసీ పవర్ రాష్ట్ర నాయకలు మచ్చిక రాజు గౌడ్, శీలం వీరన్న గౌడ్, నూకల కృష్ణమూర్తి, నాడెం సాంబయ్య, పుల్లూరి కుమారస్వామి, బీసీ పవర్ మహిళా జిల్లా అధ్యక్షులురాలు వరంగంటి కవిత, మహిళా డివిజన్ అధ్యక్షురాలు గాధం స్వప్న, బీసీపవర్ విద్యార్థి విభాగంజిల్లా అధ్యక్షులు కొమ్మ శ్రీకాంత్, డివిజన్ బీసీ పవర్ నాయకులు మోటం కన్నీ ముదిరాజ్, కొల్లాపురం రాజేష్, పొనగంటి రాజు రజక్, బోయ రాజు, బూస రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..:** నెక్కొండలో వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను నెక్కొండలోని హైస్కూల్ కూడలిలో నెక్కొండ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకలు మాట్లాడుతూ భూకి కోసి, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఐలమ్మ జయంతి సందర్భంగా అరటిపండ్లను ప్రయాణికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామరపు వీరస్వామి, రామారపు రాము, విజేందర్, సుమన్, బొడ్డుపల్లి రాజు, పొట్లపల్లి సురేష్, కోడూరి నాగరాజు, బండి రామస్వామి, రామరపు



లింగయ్య, పొట్లపల్లి వీరస్వామి, బొడ్డుపల్లి శ్రీశైలం, రామారాపు నిఖిల్, మునుకుంట్ల వెంకన్న, పరకాల భిక్షం, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...:** వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు చెన్నారావుపేటలో గురువారం ఘనంగా జరిగాయి. జయంతిని పురష్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట రజక కుల పెద్ద చాపర్తి రాజు ఆధ్వర్యంలో జరిగింది. దీనిని ఉద్దేశించి రాజు ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం రమేష్, మర్రి మధుకర్, విశ్వబ్రహ్మణ సంఘం కార్యదర్శి మడుప రాజు, నాయిబ్రహ్మణ సంఘం నాయకులు ఎడ్ల కుమార్, మల్లయ్య, వివిధ సంఘాల నాయకులు సిద్ద సాయి, వంశీ ప్రసాద్, పి నవీన్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

**ఏంసిపిఐయు ఆధ్వర్యంలో...:** స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ స్కూల్లో చిట్యాల ఐలమ్మ129వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్, స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు దేవి, శిరీష, గీత, సృజన, కవిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** తెలంగాణ తొలిదశ ఉద్యమనాయకురాలు వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహానుబావురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ జయంతి వేడుకలు నిర్వహించగా మండల కేంద్రలోని గ్రామ రజక సంఘం అధ్యక్షుడు రపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం ప్రత్యేకాధికారి సునీత మాట్లాడుతూ భూమి కోసం భూక్తి కోసి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ అని ఆమె గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల పోరాట స్పూర్తిని ప్రపంచానికి నిమురుకప్పిన నిప్పు కనికలా వీరవనిత ఐలమ్మ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, తడుక అశోక్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, దామ సాంబయ్య, పాండవుల రాంబాబు, పరికి కోర్నెల్, బట్టు సాంబయ్య, బొట్ల నరేష్, కొండ్లె రమేష్, స్థానిక రజకులు వైనాల జంపయ్య, జక్కయ్య, సారమల్లు, వీరస్వామి, యువజన సంఘం నాయకులు రాయరాకుల సంతోష్, రమేష్, శరత్, చంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...:** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం చాకలి ఐలమ్మ శ్రమించిందని పఠశాల ప్రధానోపాధ్యాయులు కాళీదాస్ అన్నారు. మండలంలోని మహ్మదపురం హైస్కూల్లో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. పేద ప్రజల కోసం అహర్నిశలు పోరాటాలు చేశారన్నారు. రజాకార్లతో పోరాటం చేసి వీరవనిత అని చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, ఊర్మిళ, ఇంద్రసేనరెడ్డి, రమేష్, మన్నెం బాబు తదితరులు పాల్గొన్నారు




నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## అంబులెన్స్‌లను తనిఖీ చేసిన 108 అధికారులు

*నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



డివిజన్‌లోని 108, 102, 1962లతో పాటు నియోనటల్ అంబులెన్స్‌లను గురువారం ఉమ్మడి వరంగల్ జల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల రికార్డులను పరిశీలించి, ఎలాంటి రిమార్కు లేకుండా వ్యవహరంచాలన్నారు. ఎటువంటి కేసులైనా ముందస్తు జాగ్రత్తగా మాస్కులు, గ్లౌజులు, గాబుల్, ఇతర స్టేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. అదేవిధంగా అన్ని వాహనాల పనితీరును పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ ఎప్పటికప్పుడు అదునాతన టెక్నాలజీతో పాటు సూచనలు చేస్తూ, కాల్స్ వచ్చిన వెంటనే స్పందిస్తూ, వెంటనే చేరుకొని ప్రథమ చికిత్సతో సంబంధిత ఆసుపత్రికి తరళించాలని తెలిపారు. ఆయనతో పాటు స్థానిక ఈఎంపిలు ప్రవీణ్, అనిల్‌కుమార్, ఎండి. ఆషీష్‌పాషా, పాయిలెట్ ప్రేమ్‌సాగర్, బీ.రాజు, ఎండి.పాషా, 1962 డాక్టర్ రమేష్, పార్వతి, రాజు, శ్రీనివాస్, బిక్షపతిలు ఉన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాంబాబు


*నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని నారక్కపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ కమిటీ అధ్యక్షుడిగా తిప్పారపు రాంబాబులు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. గురువారం గ్రామశాఖ పార్టీ నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా పెంట శివ, ఉపాధ్యక్షుడిగా బూర్గుల రవిని ఎంపిక చేసుకోవడంతో పాటు గతంలో ఉన్న మిగతా కమిటిని యదావిధిగా కొనసాగిస్తున్నట్లు సారంగపాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తనపై నమ్మకంతో గ్రామ పార్టీ అధ్యక్షునిగా ఎంపికకు సహకరించిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు రాంబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పృథ్వీరాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్యపరీక్షలు చేశారు. మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, ఎమ్మార్వో రవిచంద్రరెడ్డి, ఎంపివో శ్రీధర్ గౌడ్, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రెహమాన్, అశోక్ రెడ్డి, మంజుల, కుమారస్వామి, సాంబయ్య, సురయ్య, రజిత, సరళ తదితరులు పాల్గొన్నారు.

## పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



విద్యారంగంలో మార్పులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల సందర్శన, పాఠశాల సమస్యల సేకరణలో భాగంగా మండలంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలను ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో భోగేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలలో భాగంగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో కాంట్రాక్టు టీచర్లుగా విధులు కొనసాగిస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు రెగ్యూలరైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాల విధానాన్ని సమూల మార్చే క్రమంలో ఎదరవనున్న అన్ని రకాల సమస్యలను అన్ని కోణాల్లో ఆలోచించి ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలకు ప్రభుత్వం విలువనివ్వాలని ఆయన కోరారు. ఈ సమూలన మార్పు వల్ల కార్పొరేట్ విద్య వ్యాపారుల హస్తాల్లో చిక్కిన ఇంటర్ విద్యకు తోడు 9, 10వ తరగతులు కూడా చేరే ప్రమాదం ఉందని దీంతో విద్యను సామాన్యులకు దూరం చేయడమే అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిని వెంటనే అమలుపర్చి ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలని ఆయన కోరారు. జిల్లా అధ్యక్షుడు జీ.వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి యూ.అశోక్, జిల్లా నాయకులు ఈదుల వీరస్వామి, పీ.కొమురయ్య, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న ఎన్‌టిఆర్‌నగర వాసులు

*నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



పట్టణ శివారు 12వ వార్డులో గల ఎన్‌టిఆర్ నగర వాసులు నడవడానికి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ శివారు అంగడి ఏరియా, వట్టెవాగు ఒడ్డు కింద కొంత మంది పట్టణ వాసులు ఇండ్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అంగడి ఏరియా నుంచి ఈ కాలనీకి 1 కిలో మీటర్ దూరం ఉంటుంది. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో భారీ వర్షాలకు ఎన్‌టిఆర్ నగర్ నీటిలో మునిగిపోతుంది. వరద ప్రవాహానికి రోడ్డంత ధ్వంసం అవుతుండటం వల్ల కాలనీ వాసులు ఇండ్లలోకి పోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వర్షాకాలం సీజన్‌లో మూడు నెలలు రోడ్డంతా బురదమయం కావడంతో పాదాచారులు నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి జలమయం కావడంతో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాలనీవాసుల కష్టాలను చూశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం మనందరికి స్ఫూర్తి

## జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

భూపాలపల్లి, సెప్టెంబర్26, (ప్రభాతవార్త)

వీరనారి చాకలి ఐలమ్మ జీవితం మనందరికి స్ఫూర్తి అని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం విగ్రహంను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐడిఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నిజాం రాజుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్య సమరయోధురాలిగా ఆమె నిలిచిందన్నారు.



తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రస్థానం ఒక శక్తివంతమైన అధ్యాయమని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం అహర్నిశలు పోరాడరని, భూస్వామ్యంకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో ఆమె దార్శనిక నాయకత్వం అందరిని ఆదర్శప్రాయంగా నిలిచేలా చేసిందని అన్నారు. చాకలి ఐలమ్మ త్యాగం, సంకల్పం ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తాయని, ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఐలమ్మ త్యాగానికి గుర్తుగా హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలకు నామకరణం చేయటం జరిగిందని, ఆమె మనుమరాలును రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలిగి నియిమించిందన్నారు. ఐలమ్మ ఆశయాల ప్రకారం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ ఐలమ్మ నేటి తరానికి ఆదర్శంగాను, మహిళలకు రోల్‌మోడల్‌గా నిలిచారని, ఐలమ్మ ఆశయాలను పాటిస్తూ మనందరం ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు చాకలి ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమాధికారి శైలజ, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి క్యాతరాజు సాంబమూర్తి, నాయకులు పైడిపల్లి రమేష్, పొన్నం రవి, దురిశెట్టి చందు, ఒరుగంటి మహేష్, రావుల పోషం, రాయమల్లు, కనకయ్య, మిన్నాపురం సంతోష్, క్యాతరాజు సతీష్, వి కోంరయ్య, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మార్క విజయ్, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, సిరువ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## చేనేత కార్మికుల రుణమాఫీపై హర్షం

### -సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

చిట్యాల, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)



మండలంలోని చల్లగరిగా గ్రామంలో ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికులకు రుణమాఫీ చేయడం అభినందనీయమని సంఘ సభ్యులు మెరుగు సంపత్ కుమార్, సమ్మయ్య, సామల రాజేందర్, శ్రీనివాసులు అన్నారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో దుబాసి నరసయ్య, సదయ్య, రమేష్, ఊరుకొండ రవి, రమేష్, అంకం స్వామి, పిస్నిగాని రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

చిట్యాల, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రధానో పాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య అన్నారు. మండలంలోని నైన్‌పాక పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వాసవి క్లబ్ రామలింగేశ్వర ఆధ్వర్యంలో వాసవి క్లబ్ రామలింగేశ్వర స్వామి విద్యార్థులతో పదివేల విత్తన బంతులను గురువారం చేయించారు. మొలకెత్తిన అనంతరం గ్రామ పరిసరాలలో మొక్కలు పెంచే మొక్కను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం, శ్యామ్‌సుందర్, అనిల్ గవాస్కర్, హసీన, ఇక్రామొద్దిన్, వాసవి క్లబ్ క్యాబినెట్ అడిషనల్ ట్రెజరర్ నూక కృష్ణ, జోన్ ఛైర్మన్ చిన్నాల రమేష్, ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా మాజీ కోశాధికారి తణుకు శ్రీనివాస్, చిట్యాల మండల యూత్ అధ్యక్షుడు నూక రాజు, చిన్నాల సాయి, చిన్నాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా కర్రే ప్రవీణ్

గణపురం, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)



కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా కర్రే ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేటీఆరన సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ ఆదేశాలతో జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు అధ్యక్షతన గణపురం మండల అధ్యక్షులుగా కర్రె ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కేటీఆర్ సేన సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు జన్నె శ్రీకాంత్, సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ గడువు మరో మూడు మాసాల పెంపు

భూపాలపల్లి, సెప్టెంబర్26, (ప్రభాతవార్త)



అక్రిడేషన్ కాలపరిమితి ఈ నెలాఖరులో గా ముగుస్తున్నందున మరో మూడు మాసాల పాటు పొడిగిస్తూ సమాచార పౌరసంబందాల శాఖ ప్రత్యేక కమీషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిపిఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. అక్టోబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు పొడిగించనందున ఈనెల 28వ తేది నుండి జర్నలిస్టులకు డిపిఆర్‌వో కార్యాలయంలో రెన్యూవల్ స్లిప్పులను అందజేస్తామని పేర్కొన్నారు.

## 30న పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం

కాటారం, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి(కె)లో ఈనెల 30 సోమవారం పిఏసిఎస్ ఛైర్మన్ తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని పిఏసిఎస్ సిఈఓ ఎర్ల సతీష్ గురువారం తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే సమావేశంలో సంబంధీకులు అందరూ హాజరు కావాలని వారు కోరారు.

## గ్రామాల్లో సురక్షిత త్రాగునీరు అందించుటకు చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి, సెప్టెంబర్26, (ప్రభాతవార్త)



గ్రామాలలో సురక్షితమైన మంచినీటిని అందించుటకు ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంను దిగ్విజయం గా నిర్వహించాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం కేటిపిపి సమావేశపు హాల్‌లో మిషన్ భగీరథ, ఇంట్రా, పంచాయతిరాజ్ అధికారులతో కలిసి గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గణపురం, భూపాలపల్లి మండలాల్లో ఎంపిక చేసిన గ్రామ మంచినీటి సహాయకులు శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని, పంచాయతిల్లో 365 రోజులు విశిష్ట సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం లక్ష్యాలను అర్థం చేసుకోవాలని, ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించాలని సూచించారు. మంచినీటి సమస్య పరిష్కారానికి ఆర్థిక పరమైన సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నెలా 1,11,21 తేదీలలో మంచినీటి ట్యాంకులు పరిశుభ్రం చేయాలని, ఈ వివరాలను రిజిష్టర్‌లో పొందుపరచాలని అన్నారు. అనంతరం కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మంచినీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎక్కడైనా సమస్య ఉంటే పంచాయతి కార్యదర్శి, ఎంపిడిఓ, ప్రత్యేక అధికారులకు వివరించాలన్నారు. మంచినీటి లీకేజీలు, పైపుల మరమ్మతులు వంటి పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మంచినీటి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఒ నారాయణరావు, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేష్, ఇంట్రా ఈఈ నళిని, ఈఈ మాణిక్యాలరావు, గణపురం, భూపాలపల్లి మండలాల ఎంపిడిఓలు భాస్కర్, ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 50కిలోల బియ్యం పంపిణీ

చిట్యాల, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)



మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు అల్లే నాగరాజు తండ్రి రాజయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్‌లు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం 50కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గోల్కొండ నాగరాజు, బొమ్మ చంద్ర కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

గణపురం, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)

మండలంలోని మైలారం గ్రామంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను గురువారం మైలారం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మైలారం గ్రామంలోని పెద్దలు పుర ప్రముఖులు, గ్రామస్థులు, యూత్ నాయకులు హాజరై చాకలి ఐలమ్మ పోరాటాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, మాజీ సర్పంచ్ విజయ-సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు దౌడు రమేష్, మైలారం గ్రామ రజక సంఘం అధ్యక్షులు గోపరాజు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గోపరాజు కుమార్ స్వామి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ ఎంఈవోగా వెంకటేశ్వర్‌రావు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



మానుకోట మండల విద్యాశాఖ అధికారిగా ఎస్.వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. గురువారం పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ ఆధ్వర్యంలో నూతన ఎంఈవోను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు భూక్య రామోజీనాయక్, సుజాత, సంఘం నాయకులు మురళీధర్‌స్వామి, గీత, హల్యానాయక్, విజయ్‌కుమార్, బాలాజీ కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు, కౌసల్య, విజయ్, బాలు, మధు, శంకర్, కిరణ్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):




రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి కోరారు. గురువారం జిల్లాశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన పెన్షన్ ఆక్రోష్ ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సిపిఎస్ విధానం కొనసాగిస్తూ ఇటు ఉద్యోగుల, అటు ప్రభుత్వ సొమ్మును ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానంలో రిటైర్డ్ అయిన వారికి కనీస పెన్షన్ ఆసరా పెన్షన్ కన్నా అధ్వన్నంగా ఉందని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలన్నారు.

-టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రకటించిన యుపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూసపాటి నాగమణి, గునిగంటిశ్రీను, లక్ష్మికాంత్, రవీందర్, రోహిత్, బద్రునాయక్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు అందజేయాలి

కురవి, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణదారులు రైతులకు నాణ్యమైన మందులను సరఫరా చేయాలని మండల వ్యవసాయ అధికారి నర్సింహారావు అన్నారు. గురువారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోటీస్ బోర్డులో ఎరువుల ధరలను, స్టాక్ వివరాలను నమోదు చేయాలన్నారు. రైతులకు విధిగా బిల్లులు అందజేయాలన్నారు. ఆధార్ కార్డు ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలన్నారు. ప్రభుత్వ ధరలకు అనుగుణంగా విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

## చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

బయ్యారం, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం రాజు, సంతోష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



మండలంలోని సింగారం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పలువురు సహకారం అందించారు. గ్రామానికి చెందిన నెలకుర్తి మోహన్‌రెడ్డి వారి కుమారులు రూ.8వేల విలువైన టీషర్ట్స్, మాదుగుల మధుసూదన్‌రెడ్డి వారి కుమారులు రూ.8వేల విలువైన షూస్, పాఠశాల ఉపాధ్యాయురాలు ఎ.మమత 2వేల విలువైన టై,బెల్టులు గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. భవిష్యత్తులో గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థుల సహకారం ఉంటుందని దాతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, చైర్మన్ లలిత, ఉపాధ్యాయులు నరేష్, పంచాయతీ కార్యదర్శి వీరన్న, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



దీర్ఘకాలికంగా ఉన్న రేషన్ డీలర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు అనంతగిరి వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సంబంధిత వినతిపత్రాన్ని గోదాం ఇంచార్జ్ కోటేష్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది ప్రజాప్రతినిధులు మారినా రేషన్‌డీలర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. డీలర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని గోదాం ఇంచార్జ్ వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు దాసయ్య, నర్సింహారావు, రాము, శ్రీను, నాగేందర్, మల్లయ్య, రామన్న, అన్వర్, వెంకన్న, నరహరి, సంతోష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలి

మరిపెడ, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎన్.పవన్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఎల్లంపేట జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తి అయినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని, డిఏలను వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం భాస్కర్, మంజుభార్గవి, శేఖర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో, కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలి

మరిపెడ, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



నల్గొండ జిల్లాలోని ఎంపిడివోను, గ్రామ కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మరిపెడ ఎంపివో సోమ్లానాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు కొన్ని నెలలుగా నిధులు లేకపోవడంతో కార్యదర్శులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నల్గొండ జిల్లాలో అకారణంగా సస్పెండ్ అయిన ఎంపిడివో, పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా నిరసన చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, రామోజీ, దశరథ్, అశోక్, శ్రీను, సరిత తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారులు ఓటిపిని తెలుపాలి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):

గ్యాస్ డోర్ డెలివరీ సమయంలో వినియోగదారులు ఓటిపిని తప్పనిసరిగా తెలుపాలని మహబూబాబాద్ హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ బోనగిరి ప్రసాద్ వినియోగదారులకు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ డెలివరీ సమయంలో గ్యాస్ లీక్ ఉందా లేదా అని చెక్ చేసిన తర్వాతనే గ్యాస్ సిలిండర్ డెలివరీ తీసుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వ రంగ సంస్థ హెచ్‌పిఎల్ అధికారుల ఆదేశాల మేరకు ఈకేవైసి, సేఫ్టీ క్లీనిక్ భద్రత తనిఖీలు కూడా తమ సిబ్బందితో చేయించుకోవాలని తెలిపారు. దీనికి ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని పూర్తిగా ఉచితం అన్నారు. వినియోగదారులు డెలివరీ బాయ్‌లకు సహకరించి గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని కోరారు.

## బయ్యారం ఎంఈవోగా దేవేంద్రచారి

బయ్యారం, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



బయ్యారం మండల నూతన ఎంఈవోగా దేవేంద్రచారి బాధ్యతలు చేపటారు. గురువారం జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లా సంఘం నాయకుల సహాయ సహకారాలు ఉంటాయని మండలంలో విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక శ్రీనివాస్, బిక్షం, రవీందర్, శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, లక్ష్మీనారాయణ, ధనుంజయ్, సుధాకర్, శ్రీనివాస్, లక్ష్మయ్య, అరుణ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

కురవి, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



దేశంలో పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య అన్నారు. గురువారం మండలంలోని రాజోలు గ్రామంలో ఏర్పాటు చేసిన మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పేదరికం పెరిగిపోయిందని, అటెండర్ పోస్టులకు పీజీ చదువుకున్న వారు దరకాస్తు చేసుకుంటున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగం భాగా పెరిగిందని, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, ఆకుల రాజు, మల్లెడి కోటయ్య, మల్సూర్, వెంకన్న, సుధాకర్, కృష్ణ, మనోహర్, నాలం వెంకన్న, మల్లయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, సత్యం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

బయ్యారం, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):

మండలంలో ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలుగజేసి దూషణలు చేసినందుకు ధరావత్ మోహన్‌పై రెండు కేసులు నమోదు చేసినట్లు బయ్యారం ఎస్సై తిరుపతి గురువారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఏఎన్‌ఎం తన విధులకు ఆటంక పర్చి బూతులు తిట్టి అవమాన పర్చినట్లు మహిళ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ చేపట్టే క్రమంలో విధులను అడ్డగిస్తూ చచ్చిపోతానంటూ బెదిరించగా సెక్షన్ 226బిఎన్ఎస్ ప్రకారం మరోక కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో సదరు వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# తొలి భూపోరాట వీరనారి చాకలి ఐలమ్మ

నెల్లికుదురు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

నాడు భూస్వాములను, పెత్తందారులను గడగడలాడించిన తొలి భూపోరాట వీరనారి, తెలంగాణ ఉద్యమకారిణి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ, ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకుంటున్నందుకు ఎంతో అనందంగా ఉందని మాజీ జడ్పిటీపి ఎచ్ వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాటి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించిందన్నారు. చాకలి కులవృత్తితో వెనుకబడిన కుటుంబానికి చెందిన అమేకు పాలకూర్తికి చెందిన చిట్యాల నర్స య్యతో బాల్య వివాహం జరిగిందన్నారు. 1940..44లో మద్యకాలంలో దేశ్ముక్ ,రజకార్ల, అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిన ఆమే ధైర్యం అమోఘం, ఆమే జయంతిని వేడుకను నిర్వహించుకోవడం గర్వనీయమన్నారు. అనంతరం రజకసంఘం



జిల్లా నాయకులు వరపెల్లి పూర్ణచందర్, నెల్లికుదురు అద్యక్షులు రత్నపురం యాకయ్యలు మాట్లాడుతూ... రజకుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిదులు కేటాంచాలని, రజకులకు దొడిగాట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి రంగయ్య, రత్నపురం మల్లయ్య, వేదునూరి యాకయ్య, వెంకన్న, బండి యాకయ్య, కందగట్ల వెంకటేష్, భద్రయ్య, బూతరాజు శ్రీను, రత్నపురం లింగాలు, ఈశ్వర్, వరిపెల్ల శ్రీనివాస్, వెంకటేష్, బీమన్న ,ఉప్పలయ్య, మల్లయ్య, చట్ల యాకయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట :** గొప్ప ధైర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ అని స్థానిక తహశీల్దార్ నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాన సాయిధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో డిటి సంజీవ, అర్ఐ అఖిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడురు :** చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను గురువారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వి సభా వేధిక ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చాకలి ఎస్సి సాధన సమితి మండల అధ్యక్షుడు మాచర్ల దేవెందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమెను స్మరించుకున్నారు. సమితి జిల్లా అధ్యక్షుడు పసునాది విజయ్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల నవీన్, మండల జనసమితి కన్వీనర్ గాడిపల్లి అనిల్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్లు ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సోమయ్య, రామచంద్రు, బిక్షం, లాలయ్య, రాములు, ముత్తమ్మ, నర్స మ్మ, సాయమ్మ, మంజుల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## పంచాయతీ కార్యదర్శుల నిరసన

నెల్లికుదురు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా పరిధిలో విదులు నిర్వర్తిస్తున్న ఎంపిడిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శిని సెప్పెండ్ చేయడాన్ని నీరసిస్తూ మండల పంచాయతీ కార్యదర్శుల సొసైటీ పక్షాన గురువారం స్దానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపి విధులు నిర్వహించినట్లు అసంఘం మండల అద్యక్షులు రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోషకమాసం వారోత్సవాలు

నెల్లికుదురు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



జాతీయ పోషక ఆభియాన్ కార్యక్రమంలో గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషకమాసం వారోత్స వాల్లో బాగంగా గురువారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అన్నప్రాస నిర్వహించినట్లు క్లస్టర్ అంగన్వాడీ సూఫర్వైజర్ మల్లీశ్వరీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చిన్న పిల్లల్లో పోషక ఆహార లోపాలను అధిగమించేందుకు తీసుకోవాల్సి న బలవర్దకరమైన ఆహారం, చిరుదాన్యాలు, చిరు దాన్యాలను పండించాల్సి న అవశ్యతక తెలుపడం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, స్దానికంగ పండించే పంటల ద్వార సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఏలా తయారు చేసుకోవాలనే విషయాలు, గర్బినీలు, బాలింతలు, కిషోర బాలికలు ఏలాంటి పోషకాలతో కూడిన ఆహారంను తీసుకోవాలని, 7నెలల నుండి 5సంవత్స రాల వరకు పిల్లలు రక్తహీనతకు గురికాకుండా తీసుకొవాల్సి న జాగ్రత్తలు, బాలామృతం ఉపయోగాలను ఈ కార్యక్రమంలో వివరిస్తూ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మణిదీఫ్, పాఠశాల ఎచ్ఎం పద్మావతి, ఉపాద్యాయలు శ్రీనివాస్, గ్రామ దావఖాన డాక్టర్ త్రివేణి, అంగన్వాడీ టీచర్లు, అశాలు తదితరులు పాల్గొన్నారు.

## పిఅర్టియు నూతన కార్యవర్గం ఎన్నిక

నర్సింహులపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పిఅర్టియు మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు సంక బద్రీనారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అద్యక్షులుగా ఎర్ర పూర్ణచందర్ ,ప్రధాన కార్యదర్శిగా కొండ సంజీవలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉపాద్యాయుల సమస్యల కొరకు పిఅర్టియు ముందడుగు వేస్తుందన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు వసునూరి శ్రీనివాస్, మహిపాల్రెడ్డి, శ్యామ్, శంకర్, సంద్యారాణి, కవిత, రాజు, కరుణాకర్, యాకసాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సాముహిక శ్రీమంతాలు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రైతు వేధికలో ఎంపిడిఓ ఉదయశ్రీ అద్యక్షతన సిడిపిఓ శిరీష ఆధ్వర్యంలో పోషక మాసం సందర్భంగా శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రూణ హాత్యలు అరికట్టాలని, అడపిల్ల పుడితే అదృష్టంగా బావించాలని, స్కానింగ్లు నిషేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూఫర్వైజర్ దుర్గా, వైద్య అధికారి సురేష్, ఎచ్ఓ బిక్షపతి, ఏఎన్ఎం అల్లిక, అంగన్వాడీలు, అశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతెగులు నివారణకు చర్యలు

చిన్నగూడూరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త

వరి పంటలో వచ్చే ఎండుతెగులుకు నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. గురువారం మండలంలోని పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకపోయిన పోలాల్లో బ్యాక్టీరియా, ఎండుతెగులు ఎక్కువగా ఉందని నివారణ కోసం రైతులు నత్రజని, యూరియాను తగు మోతాదులో వాడుతూ ఎండు తెగులు నివారణ కోసం ప్లాంటోమైసిన్ వాడాలని రైతులకు సూచించారు. ఈ మేరకు రైతులు వ్యవసాయ అధికారిని పలు సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు.



## మరమత్తుల బిల్లులు చెల్లించలేదని తాళం

నెల్లికుదురు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రప్రభుత్వ చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట బడులకు సౌకర్యాలను కల్పించే దిశలో మరమత్తులు, నిర్మాణాల కోసం పనులు చేపట్టింది, ఈ క్రమంలో మండలంలోని మేచరాజుపల్లి గ్రామ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పనులు, నిర్మాణాలు చేపట్టగా పనులు పూర్తిచేసిన మాజీ పాఠశాల కమిటీ చైర్మెన్లకు బిల్లులు రాకపోవడంతో అప్పుల బారం మోయలేమని చేసేది ఏమిలేక పాఠశాల గెట్లుకు తాళం వేసి విద్యార్దులను, ఉపాద్యాయులను గేటు బైటే ఉంచి కొద్దిసమయం నిరసన చేపట్టిన వైనం గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఉన్నత పాఠశాల మాజీ చైర్మెన్ బాదవత్ దీనేష్ మాట్లాడుతూ... పాఠశాలకు 22లక్షల పనులు మంజూరి కాగ, కేవలం 8.60లక్షలు మాత్రమే వచ్చాయని, మిగితా డబ్బులు రాకపోవడంతో అప్పుల బాద తట్టుకోలేక పోతున్నామన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల మాజీ చైర్మెన్ కోటగిరి కిరణ్కుమార్ మాట్లాడుతూ...పాఠశాలకు 6.50లక్షల పనులు మంజూరి కాగ కేవలం 2.50వేలు మాత్రమే వచ్చాయని ఏస్వార్దం లేకుండా నిస్వార్దంలో నాణ్యతతో కూడిన పనులను పిల్లలకోసం చేశామని, అప్పులు తెచ్చి పనులు చేశామని, బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నామని, ప్రభుత్వం స్పందించి తక్షణమే బిల్లులకు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు .అనంతరం తమకు బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకొవాలని కొరుతూ ఇరు పాఠశాలల ఎచ్ఎంలకు వినతి పత్రాలు అందచేశారు.

## అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి.

తొర్రూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త,

నిజమైన, నిరుపేద అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని మీడియా ప్రతి నిధులు ఎండి అమీర్, రాజేందర్లు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో సర్వే నెంబర్ 117లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి ప్రజల కోసం నిర్మించిన ఇండ్లను సబ్బండ వర్గాలకు కేటాయించకుండ అనర్హులైన జర్నలిస్టులకు కేటాయించడం సమంజసం కాదని అన్నారు. అదే విధంగా గతంలో మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు హయాంలో కొంత మంది జర్నలిస్టులకు స్థానిక ఆర్డిఓ కార్యాలయం పక్కన ఇండ్ల స్థలం ఇవ్వడం జరిగిందని ఆ స్థలంలో ఇండ్లను నిర్మించుకొని వృధాగా వదిలేయడంతో నిరుపయోగంగ ఉన్నాయన్నారు. మంత్రి ఎర్రబెల్లి హాయంలో లబ్ధి పొందిన జర్నలిస్టులకే మళ్ళి అన్నారం రోడ్డులో డబుల్ బెడ్రూమ్లను కేటాయించారని విమర్శించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని నిరుపేద జర్నలిస్టులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యేను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పోల్ రాజు, పెండోట కృష్ణమనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాధం

దంతాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని దాట్ల నుండి బీరిశెట్టిగూడెం గ్రామం వెళ్ళు దారిలో కొన్ని రోజులు క్రితం కెనాల్ కాలువ రావడంతో కాలువపై బ్రిడ్జి నిర్మించడంతో రొడ్డుకు వాహానాలు వెళ్ళె విదంగా మట్టికట్టను నిర్మించారు. ఆకాల వర్షాల కారణంగా మట్టి కొట్టుకపోవడంతో వాహానాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తున్నాయని వాహానదారులు భయాందోళనకు గురౌతున్నారు. ఇప్పటికైన అర్అండ్బి అధికారులు స్పందించి రొడ్డుపనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# సరస్ మేళాలో గూడూరు వెదురు ఉత్పత్తులు

## అయోధ్యాపురం నుండి తొలి ప్రదర్శన

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్ (ఎస్ఎఆర్ఎఎస్-సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిజన్ సొసైటీ) మేళాలో గూడూరు మండలానికి చెందిన వెదురు ఉత్పత్తులు దర్శనమివ్వనున్నాయి. మండలంలోని అయోధ్యాపురం గ్రామైఖ్యసంఘానికి చెందిన ప్రతినిధి ఈ వెదురు ఉత్పత్తులతో మహబూబాబాద్ జిల్లా పక్షాన మేళాకు హాజరవుతున్నారు. ఈనెల 28 నుండి ఈ మేళా ప్రారంభం కానున్నట్లు తెలుస్తుండగా గురువారం రోజు వెదురు ఉత్పత్తులతో అక్కడి వెళ్లి ప్రదర్శనకు సిద్ధమయ్యారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అయోధ్యాపురం స్వర్ణభారతి గ్రామైక్య సంఘం పరిధిలోని పొదుపు మహిళలకు కొన్ని సంవత్సరాల క్రితం గోల్కొండ హస్త కళల శిక్షణ సంస్థ నుండి వెదురు ఉత్పత్తుల తయారీలో మూడు నెలల శిక్షణ ఇచ్చారు. వెదురు ఉత్పత్తుల తయారీలో తర్ఫీదు పొందిన పొదుపు మహిళలు గతంలో జిల్లాస్థాయిల్లో నిర్వహించిన మేళాల్లో తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. కాగా ఈ సారి రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సరస్ మేళాలో ఈ వెదురు ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ఈమేరకు స్వర్ణభారతి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు పర్వతం భాగ్యమ్మ తాను స్వయంగా తయారు చేసిన వెదురు ఉత్పత్తులతో గురువారం మేళాకు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని నక్లెస్‌రోడ్డులో ఈ మేళా నిర్వహిస్తున్నారని, రాష్ట్రస్థాయిలో తొలిసారి జిల్లా పక్షాన మండలంలోని అయోధ్యాపురం విఓ నుండి వెదురు త్పత్తుల ప్రదర్శన ఇవ్వడం జరుగుతున్నదని ఐకెపి ఎపిఎం తెలిపారు. సుమారు 29 రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాల నుండి వివిధ రకాల హ్యాండీ క్రాఫ్ట్స్‌ను ఈ సరస్ మేళాలో ప్రదర్శించనున్నారని ఆయన తెలిపారు.

## మంచినీటి సహాయకులు అవగాహన పెంచుకోవాలి

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



గ్రామాలలో సురక్షిత మంచినీటి సరఫరా పనులు సక్రమంగా నిర్వహించే దిశగా మంచినీటి సహాయ సిబ్బంది తగిన అవగాహన పెంపొందించుకోవాలని మిషన్ భగీరథ డిఇఇలు శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్‌లు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 39 గ్రామపంచాయతీల మంచినీటి సరఫరా సహాయక సిబ్బందికి ఈనెల 24 నుండి నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాల్లో భాగంగా మూడవ రోజు గురువారం నాటి శిబిరంలో వారు పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేసారు. మంచినీటి క్వాలిటీ, హ్యాండ్ పంప్స్ రిపేర్స్, ప్లంబింగ్, ఎలక్ట్రీషన్ పనులకు సంబంధించి రోజుకో అంశంపై ఇస్తున్న శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాల ఆధారంగా తమ పని తీరును మరింత మెరుగు పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇలు దినేష్, సతీష్, సూపర్‌వైజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఐలమ్మ మహిళాలోకానికి స్ఫూర్తి

*కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ మహిళాలోకానికి స్ఫూర్తి అని డెమోక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను డిఎస్ఎ ఆధ్వర్యంలో కేసముద్రంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ పోరాట చరిత్రను, త్యాగ శీలతను మహిళలు ఆదర్శంగా తీసుకొని పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెయు జెఎసి నాయకుడు మంద విక్రమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కింద పడి మృతి

*కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని విలేజి కేసముద్రంకు చెందిన పుచ్చకాయల సంపత్‌రెడ్డి రోడ్డుపై ప్రమాదవశాత్తు పడిపోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. మద్యం మత్తులో ఉన్న సంపత్‌రెడ్డి కేసముద్రం స్టేషన్ రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో రోడ్డు పక్కన పడిపోయి తీవ్రంగా గాయపడగా చికిత్సకై ఆసుపత్రికి తరలించారని, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. మృతుడి తండ్రి రామయ్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కేసముద్రం హైస్కూల్‌లో స్వచ్ఛతాహిసేవ

*కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*




కేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్యం గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ కోఆర్డినేటర్ కె రమేష్, కోఆర్డినేటర్ టి రమేష్, దాసు, ఇమామ్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో నేత్ర వైద్య శిబిరం

*కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల జడ్పీ హైస్కూల్‌లో గురువారం నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్సలు, అద్దాలు అవసరం ఉన్న విద్యార్థులను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేసారు. నేత్ర వైద్యుడు రాజ్‌కుమార్ విద్యార్థులకు నేత్ర పరీక్షలు జరపగా హెచ్ఎం నరేందర్ పర్యవేక్షించారు. ఈ శిబిరంలో కె శివరాం, సునీల్, ఎఎన్ఎంలు సుమలత, హేమలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.






## వాహనాల వేలం ద్వారా రూ.2 లక్షల ఆదాయం

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన వాహనాల బహిరంగవేలం ద్వారా ప్రభుత్వానికి రూ.2 లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సిఐ ఎన్ భిక్షపతి తెలిపారు. ముందుగా ప్రకటించిన విధంగా స్టేషన్ ప్రాంగణంలో గురువారం జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో ఈ వాహనాల బహిరంగవేలం నిర్వహించారు. వివిధ కేసల్లో సీజ్ చేసిన ఒక మినీ గూడ్స్ వాహనం, ద్విచక్రవాహనాలు కలిపి మొత్తం 27 వాహనాలను బహిరంగ వేలం పెట్టగా అందులో 19 వాహనాలు అమ్ముడుపోయినట్లు సిఐ తెలిపారు. దీని ద్వారా జిఎస్‌టి కలుపుకొని రూ.2లక్షల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ బహిరంగ వేలంలో వివిధ ప్రాంతాల నుండి రెండు వందల మంది పాల్గొన్నట్లు తెలిపారు.

## పంచాయతి కార్మికులకు వైద్య పరీక్షలు

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని గూడూరు, మచ్చర్ల, భూపతిపేట గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాల్లో పంచాయతి కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలకు చెందిన 74 మంది కార్మికులకు బిపి, షుగర్ టెస్టులతో పాటు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసినట్లు అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున తెలిపారు. కార్మికులు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, శానిటేషన్ పనులు నిర్వహించేటప్పుడు ముఖానికి మాస్కులు, చేతులకు గ్లౌజులు, కాళ్లకు పొడుగు బూట్లు ధరించాలని సూచించారు. మండలంలోని మూడు ప్రాంతాల్లో నిర్వహించిన వైద్య శిబిరాలను ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు పరిశీలించారు. ఈ వైద్య శిబిరాల్లో వైద్యులు దేవేందర్, ప్రతిభ, నరేష్‌కుమార్, హెచ్ఇఓ లోక్యానాయక్, సూపర్‌వైజర్ గణేష్, ఎంఎల్‌హెచ్‌పిలు గోపి, రాజ్‌కుమార్, విశాల, ప్రశాంత్, ఎఎన్ఎంలు, ఆశలు, ఆయా జిపిల పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో ఐలమ్మ జయంతి

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈమేరకు కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, ఇజిఎస్ ఇసి బన్సీలాల్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర నివేదికలను అందజేయాలి




**జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ**

**భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త**

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి సిఫార్సుల మేరకు భూపాలపల్లి పట్టణం నుండి 15 కిలోమీటర్ల విస్తీర్ణంలో గల గ్రామాల సమగ్ర నివేదికను మూడు రోజులలో అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో భూపాలపల్లి నుండి 15 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల నివేదికలు, రూపకల్పనపై రెవిన్యూ, మున్సిపల్, సర్వే లాండ్ రికార్డ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి సిఫార్సుల మేరకు భూపాలపల్లి పట్టణం నుండి 15 కిలోమీటర్ల దూరం వరకు ఉన్న గ్రామాలతో కూడిన మ్యాపును తయారు చేసి సమగ్ర నివేదికను అందజేయాలన్నారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు, సంబందిత గ్రామాల ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని, అధికారులు మూడు రోజులలో నివేదికను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సర్వే లాండ్ రికార్డు ఎడి కుసుమ కుమారి, ఆర్డీవో మంగిలాల్, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, టిపిఒ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో నేత్రంగా సీసీ కెమెరాలు

**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**

**జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

**మహబూబాబాద్, సెప్టెంబర్26, ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణ, కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాత కీలకమని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం జిల్లా గోల్డ్ మర్చంట్ వారు జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.1లక్షరూపాయలను జిల్లా ఎస్పికి అందజేసి మరో 50వేలు త్వరలోన అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాద్యమన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు వ్యాపారులు ఇలానే ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల వలన నేరాలు తగ్గే అవకాశం ఉంటాయని, సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డుమార్గాల్లో ఏర్పాటు చేయటం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్ష జరిపి రోడ్డు ప్రమాధాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీకెమెరాల ఏర్పాటులో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు పమ్మి సనాతనచారి, ముల్లంగి మోహన్‌రెడ్డి, చందా రవి, సభ్యులకు ఎస్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్యలు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి రూ.1.53 కోట్లు విడుదల

**కూడా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ**

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పరిపాలన అనుమతుల పత్రాన్ని సెక్రటేరియట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కి అందించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అందించినట్లు మంత్రి ప్రభాకర్ గౌడ్ మీడియాకు తెలిపారు. ఎల్కతుర్తి జంక్షన్ సిద్దిపేట్ కరీంనగర్ వరంగల్ ప్రధానమైనదని, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దృష్టికి తీసుకురాగా పూర్తి ప్రతిపాదనాలు బుధవారం కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి ఇచ్చినట్లు తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఎల్కతుర్తి జంక్షన్‌ని నాలుగులైన్ రహదారిగా మార్చడం కోసం అతి త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు రావణ శాఖ మంత్రి పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దృష్టికి తీసుకురాగా పూర్తి ప్రతి పాదనాలు బుధవారం కూడా చైర్మణ్ వెంకట్రామిరెడ్డి ఇచ్చినట్లు తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఎల్కతుర్తి జంక్షన్‌ని నాలుగులైన్ రహదారిగా మార్చడం కోసం అతి త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు రవాణ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్, బ్యూటిఫికేషన్ కోసం, హన్మకొండ జిల్లా కలెక్టర్, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ సదరు రహదారిని సెప్టెంబర్ 12 నాడు సందర్శించి, ఎగ్జిక్యూటివ్స్ ఇంజనీర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగిందని అన్నారు. సదరు ప్రాథమిక అంచనాల ఆధారంగా, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు సమర్పించిన రూ.1.53 కోట్లు ఎల్కతుర్తి ట్రాఫిక్ జంక్షన్ అభివృద్ధి కోసం విడుదల చేయడం జరిగిందని వారు సందర్భంగా మీడియాకు వివరించారు.



**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు : మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

ఎల్కతుర్తి మండలాన్ని జంక్షన్‌ను అభివృద్ధిలోకి తీసుకువస్తున్న పొన్నం ప్రభాకర్‌కు రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, సంతాజి గోలి రాజేశ్వరరావు, పాక రమేష్, అనిల్‌కుమార్, శనిగరం వెంకటేష్, డాక్టర్ రమేష్, గొర్రె మహేందర్, తంగెళ్లపల్లి రమేష్, కోదాటి ప్రభాకర్‌రావు, కడారి రాజేందర్, ఎడ్ల మహేందర్ రెడ్డి, ఠాకూర్ రామ్ సింగ్, మొదలగు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బల్దియా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

**పారిశుధ్య సిబ్బందికి వైద్య శిబిరం**

**ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్**

**క్యాన్సర్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు**

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

బల్దియా పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కృషి చేస్తున్నట్టు నగర మేయర్ గుండు సుధారాణి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛతాహి సేవా-2024 కార్యక్రమంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో పారిశుధనయ సిబ్బంది, సెప్టిక్‌ట్యాంక్‌ఆపరేటర్‌లకు బల్దియా ప్రధాన కార్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని (హెల్త్ క్యాంప్)ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి మేయర్ సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్‌లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్‌ల చేతుల మీదుగా పారిశుధ్య సిబ్బందికి హెల్త్‌కార్డులు, హెల్త్, పిపిఈ కిట్‌లను అందజేశారు. డాక్టర్లు కార్మికులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరును వారు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ బల్దియాలో అధికంగా మహిళా కార్మికులు ఉన్నారని, హెల్త్‌క్యాంపులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రతిమ హస్పిటల్ వారి సహకారం తీసుకోవడం జరిగిందన్నారు. ఉద్యోగస్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉండాలన్నదే బల్దియా ప్రధాన ఉద్దేశమని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఉన్నపుడు మాత్రమే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బందికి మాస్టర్ చెకప్ కోసం ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రతిమ హస్పిటల్ వారిని కోరడం జరిగిందని, హస్పిటల్ యాజమాన్యం డిస్కౌంట్ ద్వారా మున్సిపల్ సిబ్బందికి కార్డులు అందజేస్తే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శానిటేషన్ సిబ్బందికఇ కార్పొరేషన్ ద్వారా హెల్త్, శానిటేషన్ కిట్లను అందజేయడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో సేవలు అందించే సిబ్బందికి క్రమం తప్పకుండా పరీక్షలు అవసరమని తెలిపారు. జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో మహిళా కార్మికులతే సింహభాగం అని, వారి ఆరోగ్య పరిక్షణ దృష్ట్యా క్యాన్సర్ పరీక్షల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దయాగ్నోసిస్‌తో పాటు మందులు కూడా అందజేయడం జరుగుతుందని, ఆరోగ్యశ్రీ ద్వారా అందించాల్సిన వైద్య సౌకర్యాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, సిహెచ్‌ఓ రమేష్, టిపిఓ రాజేష్‌గౌడ్, డిఎఫ్‌ఓ శంకర్ లింగం, బయాలజిస్టు మాధవరెడ్డి, ప్రతిమ ఆస్పత్రి డైరెక్టర్లు డా.అవినాష్ తిప్పని, డా.రాహుల్ నారాయణ్, క్లినికల్ అంకాలజిస్టు డా.సుచిత్ర తిప్పని, హెడ్, నెక్ సర్జరీ అంకాలజిస్టు డా.అభినవ్ తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

## -తాజా మాజీ సర్పంచ్‌ల నిరసన, రిలే నిరాహార దీక్షా



*నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతావార్త*

నర్సంపేట నియోజకవర్గం 6మండలాల ప్రజా పరిషత్ కార్యాలయాల ముందు నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపురం, నెక్కొండ, నల్లబెల్లి మండలాలలో గురువారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఎంపీడీవోకి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్న పార్లమెంటు ఎన్నికల్లో ముందు సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా మాజీ ప్రతినిధులకు సర్పంచులకు గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదన్నారు. గ్రామాలలో 5 సంవత్సరాలుగా సేవ చేసి అభివృద్ధి చేసి ఆర్థికంగా చిదిగిపోయిన మమ్మల్ని వేధింపులకు గురి చేయకుండా తక్షణమే ఈ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. లేనిచో భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను కూడా అడ్డుకుంటామని తెలియజేస్తున్నాము. 27(శుక్రవారం) జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించి కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తాం. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి లేనిచో రాష్ట్రస్థాయిలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, జడ్పిటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపిటీసీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం పిలుపుమేరకు మరియు నర్సంపేట నియోజకవర్గం సర్పంచుల పిలుపుమేరకు గురువారం నెక్కొండ మండల వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు అందరూ కలిసి సర్పంచులకు వివిధ పనుల నుండి అనగా గ్రామపంచాయతీ భవనాలు గ్రామంలోని అంతర్గత సిసిరోడ్లు మన ఊరి మన బడి మేజర్ మైనర్ పనులు శ్మాసన వాటిక రైతు వేదికల పల్లెప్రగతి పనులు క్రీడా ప్రాంగణం పల్లె పకృతి వనం పైపులైన్ లీకేజా పనులు పారిశుద్య పనులు చేయించడం జరిగింది. ఇట్టి పనులు మూడు నాలుగు సంవత్సరాల నుండి చేసినవి కూడా బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలై వడ్డీలు కట్టలేక చనిపోతున్న ఈ క్రమంలో మికు రావలసిన పెండింగ్ బిల్లులు ఈ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిమమ్ములను ఆదుకోవాలని నెక్కొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవోకి వినతిపత్రం ఇచ్చి మా బాధలు చెప్పుకోవడం జరిగింది. దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మా పెండింగ్ బిల్లులు ఇప్పించగలరని కోరారు. వారితో పాటు ఎంపిటీసీల ఫోరం కూడా ఎంపిటీసీలకు రావలసినపెండింగ్ బిల్లుల విషయమై మమోరండం అందించారు.

**నల్లబెల్లిలో....**

తాజా మాజీ సర్పంచ్‌లు తమ పదవీకాలంలో అభివృద్ధి పనుల కోసం తమ సొంత డబ్బులతో పాటు అప్పుగా తెచ్చి అభివృద్ధి పనులు చేసినప్పటికి ప్రభుత్వం ఆ నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తాజా మాజీ సర్పంచ్‌లు, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లబెల్లి మండల కేంద్రలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం స్థానిక ఎంపిడివో నర్సింహామూర్తికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మంల అధ్యక్షుడు నానబోయిన రాజారాం మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీకాలం ముగియక ముందే వారికి రావాల్సిన పెండింగ్‌లో ఉన్న నిధులను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉండగా పదవీ కాలం పూర్తయినప్పటికి ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవడం బాదాకరమన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మా సర్పంచ్‌ల కుటుంబాలు వీదిన పడే ప్రమాదంలో ఉన్నామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తాజా మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి వారి ఆర్థిక ఇబ్బందులను నివారించాలని ఆయన కోరారు. లేని పక్షంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమం చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా సంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు వివిధ సంఘాల పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

చేసిన అభివృద్ధి పనులకు చిల్లి గవ్వ కూడా రాలేదని లక్షలాది రూపాయల అప్పుల ఊబిలో ఉన్నామని తక్షణమే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచులు వేడుకున్నారు. ఈ మేరకు మాజీ సర్పంచ్‌ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో శ్రీవానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పదవి కాలం పూర్తయి ఏడాది కావుస్తున్నా ఇప్పుడు వరకు రావాల్సిన బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. పదవి కాలంలో ప్రభుత్వ ఆదేశల వేరకే నిధులు ఖర్చు చేసి అభివృద్ధికి పాటుపడ్డామన్నారు. ఇందుకోసం సర్పంచులు వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెట్టామన్నారు. పనులు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్నా కనీసం వడ్డీ కూడా చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే కొంతమంది సర్పంచ్లు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేసి సర్పంచ్‌లను ఆదుకోవాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కుండే మల్లయ్య, అనుముల కుమారస్వామి, బాల బోజి, బిక్షపతి, వీరన్న, రమేష్, స్వామి నాయక్, వీరా సింగ్, గణేష్ లాలు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

తాజా మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి ఆదుకోవాలని గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు బైటాయించి శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించి ఎంపీడీవో అరుంధతికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని 34 గ్రామపంచాయతీల సర్పంచులు అధికారులు ఆదేశించిన ఉపాధి హామీ పనులు చేశామన్నారు. పదవి కాలం పూర్తయి 9నెలలు గడుస్తున్న పెండింగ్ బిల్లులు చెల్లించలేదన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవూరి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు 6కోట్లు ఇవ్వాలన్నారు. అప్పులు తెచ్చి గ్రామపంచాయితీల్లో అధికారులు చెప్పిన డంపింగ్‌యార్డ్, శ్మాసనవాటిక, పల్లె ప్రకృతి వనం మరికొన్ని పనులు చేశామన్నారు. అప్పులు తెచ్చి గ్రామపంచాయతీ పనులు చెయించిన వాటికి బిల్లులు రాలేదన్నారు. పాలకులు మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12వేల మంది సర్పంచులు రోజుకోక చోట ఆత్మహత్య చేసుకున్న పాలకులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనిఅన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించి సర్పంచులను ఆదుకోవాలన్నారు. వినతిపత్రంలో మాజీ సర్పంచులు ఓడేటి తిరుపతి రెడ్డి, మొగ్గం మహేందర్, నీలం పైడయ్య, మోడెం విద్యాసాగర్, లింగపల్లి రవీందర్, ఉమేష్ రెడ్డి, అంకెల రవి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోగాకు వ్యతిరేక దినోత్సవం

*భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త*



ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది ప్రజలు నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ అసంక్రమిత వ్యాధుల వలన ప్రభావితమవుతున్నారని అలింటి వారు మానసికంగా కృంగి పోకుండా అవగాహన కల్పనకు రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్ మధుసూదన్ ఆద్వర్యంలో వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పి సిబ్బంది, ఎంసిడి సూపర్‌వైజర్‌లు, ఎన్సీడీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్యేంద్రనాథ్ సమావేశం నిర్వహించారు. అధిక రక్తపోటు, మదుమేహం నివారణ చర్యలు వాటి యొక్క ఆహారపు అలవాట్లు జీవన విధానంను ఈ సందర్భంగా వివరించారు. మానసికంగా కృంగుబాటుకు గురయ్యే వ్యక్తులు 14416 నెంబర్‌కు కాల్ చేయటం వలన మానసిక నిపుణులు ఉచితంగా అవగాహన కల్పిస్తారని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలకు మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతుంటారని, అలాంటి వారికి ఉచితంగా ఉచిత వైద్య సేవలను అందించటం జరుగుతుందన్నారు. ఉప వైద్యాధికారి డాక్టర్ కోమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవిరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్‌ఏ గండ్ర

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్26, ప్రభాతవార్త*

తీజ్ ఉత్సవాలలో భాగంగా భూపాలపల్లి మండలంలోని కుందూర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. 9 రోజుల పాటు ఘనంగా జరుపుకునే పండుగ బంజార, లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, ఫ్లోర్ లీడర్ నూనే రాజు, నాయకులు దేవేందర్‌రెడ్డి, బెడ్డల పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటా అక్టోబర్ 7న చెల్లింపు

*భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులకు లాభాల వాటా అక్టోబర్ 7న చెల్లించుటకు యాజమాన్యం అంగీకారం తెలిపిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ సెక్రటరి జనరల్ కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో గురువారం నిర్వహించిన గేట్‌మీటింగ్ ఫజట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల నుండి 33 శాతం వాటాను కార్మికులకు వచ్చే నెల 7న చెల్లించుటకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. పిఎల్‌ఆర్ బోనస్ విషయంలో ఈనెల 29న సమావేశం జరగనుందని, ఈ సమావేశంలో లక్ష రూపాయల బోనస్ చెల్లించాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని అన్నారు. అదే విధంగా కార్మికులకు 250 గజాల స్థలంను ఇవ్వాలని ఏఐటియుసి గత కొంత కాలంగా డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాతంగి రాంచందర్, ఎండి ఆసీఫ్‌పాష, పి నారాయణమూర్తి, బోగ రమేష్, ప్రకాష్, కుమారస్వామి, ఎన్ నాగేంద్రబాబు, వి రాజేందర్, కే తిరుపతిరెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, రమేష్, జొన్న రాజు, ఎం సదయ్య, పి సమ్మిరెడ్డి, కూరపాటి శ్రీనివాస్, సుధాకర్, బుదారం రాయమల్లు, వీరన్న, శ్రీకాంత్‌రెడ్డి, అఖిల్, సాగర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆద్వర్యంలో సంతకాల సేకరణ

*భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త*

సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాల్లో కార్మికులకు వాటాను అందజేయాలని కోరుతూ భూపాలపల్లి ఏరియాలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆద్వర్యంలో గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద కార్మికులతో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. గత సంవత్సరం వచ్చిన వాస్తవ లాభాలు 4701 కోట్లు రాగా అందులో నుండి 33 శాతం 1551 కోట్లు కార్మికులకు లాభాల వాటా కింద చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. నాయకులు ఎన్ సదానందం, రవీందర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంఎల్‌ఏ

*భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు అభివృద్ధి పనులకు గురువారం ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని కారల్‌మార్క్స్‌కాలనీ, పోలీస్‌స్టేషన్ రోడ్డు, ఎంఆర్‌వో కార్యాలయం రోడ్డులో టియుఎఫ్ఐడిసి నిధులు ఫేజ్ 5 కింద సుమారు 140 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు జడ్పీ సీఈఓ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మితో కలసి శంకుస్థాపన చేశారు. రూ. 30 లక్షల వ్యయంతో కారల్‌మార్క్స్‌కాలనీలో అంతర్గత రోడ్లు, సైడుకాల్వలు, అదే విధంగా రూ. 50 లక్షలతో పోలీస్‌స్టేషన్ రోడ్డులో రోడ్డుకు ఇరుపక్కల సైడ్ కాల్వలు, రూ. 60 లక్షలతో జయశంకర్ విగ్రహం నుండి ఎంఆర్‌వో కార్యాలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, కమీషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్‌లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, సిరుప అనిల్, సజ్జనపు స్వామి, కాంగ్రేస్ నాయకులు మేనం తిరుపతి, నాగుల రాజిరెడ్డి, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడి అహ్మద్‌కి సన్మానం

*దుగ్గొండి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎస్కే అహ్మద్‌ను ఎన్నుకున్న సందర్భంగా గురువారం దుగ్గొండి హైస్కూల్లో పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు అజీద్, ప్రధాన కార్యదర్శి పోలోజు భిక్షపతి, అసోసియేట్ అధ్యక్షులు వీరన్న, రాష్ట్ర బాధ్యులు మహేంద్రనాథ్, ప్రదానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

*దుగ్గొండి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగుచేస్తే అధిక దిగుబడులు వస్తాయని వరంగల్ వ్యవసాయ సహాయ సంచలకులు బిఎల్. మాధవి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం జీవ నియంత్రణ కారకలైన డ్రైకోడర్మవిరిడి తోడోమోనల్ క్లోరోసెంట్ వాడకం పై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. రైతులతో మాట్లాడుతూ డ్రైకోడర్మవిరిడి మరియు తోడోమోనల్ క్లోరోసెంట్ మీద రైతులకు అవగాహన కల్పించారు. మిరప, పసుపు, మొక్కజొన్న పంటలపై ఉపయోగించి విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం మిర్చి తోటలను పరిశీలించారు. మిర్చి తోటలలో వచ్చే పురుగుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈవో వైజయంతి, రైతులు నరహరి రాజ్‌కుమార్ రెడ్డి, శోభన్ బాబు, రవి కుమార్, ఓంకార్ రెడ్డి, ఈదుల అశోక్, చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ద్వంసం చేసిన దుండుగులను కఠినంగా శిక్షించాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేదావి అంటరా నితనం అస్పృ శ్యత నిర్మూళన కోసం ప్రపంచాన్ని శాసిం చిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ద్వంసం చేసిన దుండుగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం ముందు తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్‌లు మాట్లాడుతూ బోనగిరి జిల్లా కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దుండగులు దాడి చేసి మూడు రోజులు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాదాకరమన్నారు. దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా అటు దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వం ఇలాంటి విగ్రహాల ద్వంసానికి సంబంధించిన సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన నిర్ణయాలు తీసుకొని దుండగులను శిక్షించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు దళిత సంఘాల ఆద్వర్యంలో ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రభుత్వం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి అనల్, కుమారస్వామి, సారయ్య, సారంగపాణి, శ్రీనివాస్, భూషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ప్రచారకుడు రాములుకు ఘన సన్మానం

*నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



అఖిల భారత హనుమాన్ ప్రచారకులు, అభినవ వాల్మికి, దళిత పూజారి గాదెపాక రాములు స్వామిని మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ ఆధ్వర్యంలో 1083 కిలో మీటర్ల నూతన రైల్వే మార్గం ఏర్పాటుకు నిధులు కేటాయించినందున గాదెపాక రాములు స్వామి గత 20 సంవత్సరాల నుండి భద్రాద్రి పున్యక్షేత్రానికి రైలు మార్గం ఏర్పాటు చేయాలని మౌన దీక్షలు యాగాలు పాదయాత్రలు యజ్ఞాలు చేసి అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతిపత్రం సమర్పించినప్పటికి పాలకులు స్పందించకపోడం బాదాకరమన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం భద్రాచలానికి రైలు మార్గం ఏర్పాటు చేయడానికి సుముఖత చూపడం సంతోషకరమని వారు గుర్తు చేశారు. రైలుమార్గం ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి అఖిల భారత హనుమాన్ ప్రచారాకులతో పాటు వివిధ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రతి గురువారం జరిగే అన్నదాన కార్యక్రమం సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో గురువారం దాతల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ శాశ్వత రాజపోషకులు, పూజారి కొత్తపల్లి జీవన్, దళిత సంఘాల నాయకులు బట్టుసాంబయ్య, బొట్ల నరేష్, వివిధ సంఘాల నాయకులు, రమేష్, రామస్వామి, మురళి, బొడిగె సమ్మయ్య, స్థానిక రామాలయ అర్చకులు, కొండా కృష్ణస్వామి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా భాస్కర్

*నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం నల్లబెల్లి మండల శాఖ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కవి, రచయిత తంగెళ్ల భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్, రాష్ట్ర నాయకులు ఆకుల సాంబారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉద్యమకారుల ఫోరం మండల శాఖ ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం ఆ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించుకున్నారు. ఎన్నికల అధికారులైనా రజినీకాంత్, సాంబరావులు, మాట్లాడుతూ మండలధ్యక్షునిగా తంగెళ్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కొయ్యాడ కుమారస్వామి, కోశాధికారిగా ఓదెల రవి, అధికార ప్రతినిధిగా పల్లకొండ రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కులు నెరవేరే దాక నిరంతరం కృషి చేయడంతో పాటు వారికి అందుబాటులో ఉంటానిని వారికి హామి ఇచ్చారు. ఉద్యమకారులను సంఘటితం చేసి తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 250 చదరపు గజాల ఇంటి స్థలం డబుల్ బెడ్‌రూం ఇండ్లు పెన్షన్ సౌకర్యం లాంటి పథకాలను ప్రభుత్వం అందించేదాక పోరాటాన్ని ఉదృతం చేస్తామని ఆయన హామి ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనగారిన వర్గాల ఐక్యవేదిక జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నెల్, తెలంగాణ ఆకలికేకల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల పవన్, గోనెల నరహరి మామిండ్ల చిన్నఐలయ్య, కొత్తగట్టు ప్రభాకర్, సారయ్య, కొమురయ్య, పోశాలు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ ఆద్వర్యంలో జీఎంకు వినతి పత్రం

*భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త*

భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ సుజేందర్ ఆద్వర్యంలో గురువారం పట్టణంలోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం జీఎంకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావల్సిన జెన్‌కో, ట్రాన్స్‌కో బకాయిలను వెంటనే చెల్లించాలని, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణుకుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, రఘుపతిరెడ్డి, బర్ల నారాయణ, రాజ్‌కుమార్, కొత్తూరు మల్లేష్, తాండ్ర మొగిలి, భాస్కర్, పని రమేష్, చిట్యాల ప్రవీణ్, ఎండి యూసుఫ్, గట్ల వెంకటరమణారెడ్డి, పునిత్‌రావు, రాసకట్ల సాగర్, అడప రాజు, అన్నం శ్రీనివాస్, రాజు, సారా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మండలానికి ప్రతి వ్యక్తి కృషి చేయాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని ప్రతి ఇల్లు ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తి తప్పనిసరిగా పరిశుభ్రత పాటించి స్వచ్ఛ మండలం కోసం కృషి చేయాలని ఎంపిడివో నర్సింహమూర్తి పేర్కొన్నారు. గురువారం పోషకాభియాన్ మండల స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం సీడీపీవో మధురిమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడివో మాట్లాడుతూ ప్రతి తల్లిబిడ్డ ఆరోగ్యం పట్ల అంగన్వాడీ టీచర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పిల్లల్లో వయసు తగిన బరువు ఎత్తు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్యం చేయించాలని ఆయన సిబ్బందికి సూచించారు. బరువు, ఎత్తు తగ్గడం లాంటి పరిణామాలు ఏర్పడ్డ పిల్లల పేర్లను అంగన్వాడీ టీచర్లు ఎప్పటికప్పుడు సేకరించి ఎస్ఏఎం పిల్లలకు ఆకలి పరీక్ష నిర్వహించడంతో పాటు తినలేకపోతే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, ఆపై ఎన్ఆర్‌సికి పంపించడం లాంటివి చేయాలన్నారు. బాల్య దశ నుండే బాలబాలికలకు పోషకాహారం అందించడంతో పాటు పరిసరాల పరివుభ్రత వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం సీడీపీవో మధురిమ, ఏసీడీపీవో శ్రీదేవి, హేమలత, మేడపల్లి, నల్లబెల్లి వైద్యాధికారులు రవీందర్‌నాయక్, పీబీఆచార్య, డీసీ కార్తిక్‌లు ఆరోగ్య పరిస్థితులు మెరుగైన వైద్యం పోశాకాహారానికి సంబంధించిన విషయాలను వైద్య సిబ్బందికి, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. అనంతరం పౌష్టికాహారానికి సంబంధించిన తినుబండారాలను ఒకరికొకరు పంచుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూలింగ్ పార్టీ ఆదేశిస్తే ఎమ్మెల్సీగా బరిలో దిగుతా

### -పిఆర్‌టీయు తెలంగాణ

### రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల కార్ వెంకటేష్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్కే వెంకటేష్ మాట్లాడు తూ.. రూలింగ్ ప్రభుత్వం అదేశిస్తే టీచర్ ఎమ్మెల్సీ ఖమ్మం, నల్గొండ, వరంగల్‌లో బరిలో ఉంటానని వారన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ నాయకులు ఉపాధ్యాయుల ఉద్యోగులకు ఒరగబెట్టింది ఏమి లేదని ఆయన ఎద్దేవా చేశారు. అధ్యాపకులు భర్త చోట భార్య చోట పిల్లలు తల్లిదండ్రుల మరొక చోట తీవ్ర అవస్థకు గురవుతున్న కూడా అప్పుడు పట్టించుకోలేని పరిస్థితి ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కోవిడ్ పరిస్థితుల్లో మరణించిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియాపై కూడా ఎన్నడు కూడా నోరు మెదపలేదని ఆర్కే వెంకటేష్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల గురించి వారి యొక్క పాఠశాలలకు సంబంధించిన మౌలిక సదుపాయాల గురించి కూడా ఎన్నడు కూడా మాట్లాడలేదని వివరించారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులు నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, యజమాన్యాలకు సంబంధించిన పాఠశాలలకు నిధులు మంజూరు చేయడం అభివృద్ధి బాటలో ప్రయాణిస్తున్నాయని వారు సంతోషం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తప్పకుండా నిబంధనలకు అనుగుణంగా న్యాయపరంగా అడుగులు వేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు బానోతు రాజు, టీపీటీఎఫ్ కార్యదర్శి పూదరి రమేష్ గౌడ్, జేఏసీ జనరల్ సెక్రెటరీ వైఎస్ శర్మ, ట్రెజరర్ కోయల్ కార్ శైలజ, జేఏసీ హానరేబుల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కోయల్ కార్ చంద్రశేఖర్, పిఆర్టియు తెలంగాణ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి పద్మజ పాల్గొన్నారు.